ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

గురువారం 03, ఆగష్టు 2023 16 పేజీలు



## ఎన్నికల నిర్వహణలో సెక్టార్ అధికారులది కీలకపాత్ర

ప్రజాస్వామ్యంలో ఎన్నికలు ఎంతో ముఖ్యం

సెక్టార్ అధికారుల శిక్షణలో జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్



16వ పేజీలో...





# న్యాయస్థానమా..? అధిష్టానమా?

## కొత్తగూడెం ఎమ్మెల్యేని తేల్చేదెవరు?

అందరి చూపు గూడెం వైపు

వనమా ఎన్నిక చెల్లదంటూ

తెలంగాణ హైకోర్టు తీర్పు

తీర్పు కాపీతో అసెంబ్లీ

కార్యదర్శిని కలిసిన జలగం

ఆగస్టు 3 నుంచి ప్రారంభం

కానున్న అసెంబ్లీ

సమావేశాలు


ఇద్దరిలో ఎవరు

హాజరవుతారంటూ

రాజకీయ వర్గాల్లో చర్చ

కొత్తగూడెం, ప్రభాతవార్త : నేటి నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమవుతున్నాయి. ఈ నేపథ్యంలో రాజకీయ వర్గాల్లో ఓ విషయంపై ఆసక్తికర చర్చ జరుగుతోంది. కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావుపై రాష్ట్ర హైకోర్టు వేటు వేయడం, జలగం వెంకట్రావును ఎమ్మెల్యేగా పరిగణించాలంటూ తీర్పు వెలువరించడం తెలిసిందే. దీంతో నేటి నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాలకు ఈ ఇద్దరు నేతల్లో ఎవరు హాజరవుతారనే చర్చ జరుగుతోంది. తన ఎన్నికల చెల్లదంటూ వెలువరించిన తీర్పుపై స్టే కోసం వనమా తిరిగి హైకోర్టును ఆశ్రయించగా.. హైకోర్టు తోసిపుచ్చింది. దీంతో కోర్టు తీర్పును అమలు చేయక తప్పని పరిస్థితి.. మరో వైపు, కోర్టు తీర్పు ఆధారంగా తనను ఎమ్మెల్యేగా గుర్తించాలంటూ జలగం వెంకట్రావు అసెంబ్లీ కార్యదర్శిని కలిశారు. ఈ పరిణామాల నేపథ్యంలో స్పీకర్ నిర్ణయంపైనే అసెంబ్లీ సమావేశాలకు ఈ ఇద్దరిలో ఎవరు హాజరవుతారనేది తేలనుంది.

2లో..




## జిల్లా ఎలక్షన్ మేనేజ్‌మెంట్ ప్లాన్ తయారు చేయాలి

- కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల

కొత్తగూడెం, ఆగస్టు 2 - ప్రభాతవార్త: జిల్లా ఎన్నికల మేనేజ్‌మెంట్ ప్లాన్ తయారు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆలా ఎలక్ట్రో రిజిస్ట్రేషన్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఐడీవోసీ కార్యాలయంలో జిల్లా ఎలక్షన్ మేనేజ్‌మెంట్ ప్లాన్ రూపకల్పనపై అధికారులతో ఆమె సమీక్షించారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా సక్రమంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించేందుకు ఎన్నికల మేనేజ్‌మెంట్ ప్లాన్ అత్యంత ముఖ్యమని అన్నారు. ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా పకడ్బందీగా ఎన్నికల ప్రక్రియ అంతా సులువుగా నిర్వహించడానికి అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్, ఎన్నికల మేనేజ్‌మెంట్ ప్లాన్ ప్రత్యేక

16వ పేజీలో...






## తహశీల్దార్‌ల బదిలీలు

కొత్తగూడెం, ప్రభాతవార్త

ఎన్నికల విధుల్లో భాగంగా జిల్లాలో పనిచేస్తున్న తహశీల్దార్‌లను బదిలీ చేస్తూ కలెక్టర్ ప్రియాంక అలా బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. అశ్వాపురం తహశీల్దార్‌గా వి నాగదివ్య, ఆళ్లపల్లి తహశీల్దార్‌గా వీరభద్రం, చంద్రుగొండ తహశీల్దార్‌గా సాదియా సుల్తానా, భద్రాచలం తహశీల్దార్‌గా వి కృష్ణ ప్రసాద్, చుంచుపల్లి తహశీల్దార్‌గా సీహెచ్ నాగరాజు, పినపాక తహశీల్దార్‌గా డి వీరభద్ర ప్రసాద్ నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు.




## మావోయిస్ట్ మిలిషియా సభ్యుల అరెస్ట్

16వ పేజీలో...

## న్యాయస్థానమా..? అధిష్టానమా..?

**(మొదటి పేజీ తరువాయి..)**

కోర్టు తీర్పుతో మాజీగా మారిన వనమా వెంకటేశ్వరరావు అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యే పరిస్థితి లేదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అదే సమయంలో సమావేశాలకు హాజరవ్వాలంటే జలగం వెంకట్రావు ఎమ్మెల్యేగా ప్రమాణం చేయాల్సి ఉంటుందని వివరించారు. జలగంతో ప్రమాణ స్వీకారం చేయించాలని స్పీకర్ నిర్ణయం తీసుకుంటే ఎమ్మెల్యేగా ఆయన అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావొచ్చు. ఈ విషయంపై తన నిర్ణయాన్ని స్పీకర్ పెండింగ్‌లో పెడితే మాత్రం ఈసారి అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యే అవకాశం ఇద్దరిలో ఎవరికీ ఉండదని విశ్లేషకులు చెబుతున్నారు.

జలగం వెంకట్రావును కొత్తగూడెం ఎమ్మెల్యేగా ప్రకటిస్తూ హైకోర్టు స్పష్టమైన తీర్పు ఇచ్చింది. ఎన్నికల అఫిడవిట్‌లో తప్పుడు సమాచారం వనమా ఇచ్చారని కోర్టు ఆయన్ను స్వయంగా హాజరై తమమీద వచ్చిన ఆరోపణలకు సమాధానం చెప్పాలని కోరినప్పటికీ ఆయన హాజరు కాలేదు. దీంతో కోర్టు ఆయనపై అనర్హత వేటు వేయడమే కాకుండా, జలగం వెంకట్రావును డిసెంబర్ 12, 2018 నుంచి ఎమ్మెల్యేగా పరిగణించాలని కూడా ఆదేశాలు జారీ చేసింది.

అయితే కోర్టు తీర్పును స్పీకర్ హోల్డింగ్‌లో పెట్టే అవకాశం ఉందా.. అంటే లేదనే అంటున్నారు న్యాయ నిపుణులు. వనమా వెన్నిక చెల్లదని ఆయన్ను అనర్హుడిగా హైకోర్టు ప్రకటించింది. పైగా స్టే కోసం వనమా చేసిన ప్రయత్నాలు కూడా బెడిసికొట్టాయి. చివరకు సుప్రీం కకు వెళ్లినా పెద్దగా మార్పు ఉండకపోవచ్చిని అంటున్నారు. ఒక వేళ స్పీకర్ కావాలని కోర్టు తీర్పు ప్రకారం జలగంను ప్రమాణ స్వీకారం చేయించకుండా ఉంటే అది కోర్టు ధిక్కరణ కిందకు వస్తుంది. అందువల్ల ఈ కేసులో ఏం జరుగుతుందో అనే ఆసక్తి నెలకొన్నది.

**ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పెనుదుమారం..**

అసెంబ్లీ సమావేశాల్లో అధ్యక్షా అని కొత్తగూడెం నియోజకవర్గం నుంచి ఎవరు అంటారు అని ప్రతి ఒక్కరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. జలగం, వనమా... ఇద్దరిలో ఎవరు అసెంబ్లీ సమావేశాల్లో పాల్గొంటారనే విషయం ఇంకా సందిగ్ధంలో పడింది. ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ఎన్నిక చెల్లదని హైకోర్టు ఇచ్చిన తీర్పుతో ఒక్కసారిగా ఉమ్మడి ఖమ్మం జిల్లా రాజకీయాల్లో పెను దుమారం లేచింది. బీఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేసిన జలగం వెంకటరావును 2018 నుంచి ఎమ్మెల్యేగా పరిగణించాలని హైకోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో కోర్టు తీర్పు కాపీతో జలగం ఇటీవల అసెంబ్లీ కార్యదర్శితో భేటీ అవ్వడం, అటు నుంచి ఎన్నికల కమిషన్‌ని కలిసి నిర్ణయం తీసుకోమని కోరిన విషయం తెలిసిందే. అటు వనమా కూడా కోర్టు తీర్పుపై స్టే ఇవ్వండని సుప్రీం కోర్టుకు వెళ్లాలని అని కోరారు. దానిపై హైకోర్టు నో చెప్పడం కూడా జరిగింది. అయితే నేటి నుంచి జరగనున్నఅసెంబ్లీ సమావేశాల్లో కొత్తగూడెం నుంచి ఎవరు ప్రాతినిధ్యం వహిస్తారు. కొత్తగూడెం ఎమ్మెల్యేగా ఎవరు ఉంటారు... అసలు కొత్తగూడెం నుంచి ఎవరు పాల్గొంటారా.. లేదా అంటూ పలువురు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. వనమా, జలగం వ్యవహారంపై అధిష్టానం కూడా బెంబేలెత్తుతున్నట్లు తెలుస్తోంది. అయితే బీఆర్ఎస్ పార్టీలో ఉన్న 26 మంది ఎమ్మెల్యేలపై హైకోర్టు స్టే విధించడంతో 26 మంది ఎమ్మెల్యేలు అయోమయంలో పడ్డారు.

## జిల్లా ఎలక్షన్ మేనేజ్‌మెంట్ ప్లాన్ తయారు చేయాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

అధికారులు సంజీవరావు, మనోహర్, వేణు, విద్యాలత, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, భద్రాచలం ఆర్డీవో మాధవి తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలు, వరదల వల్ల దెబ్బతిన్న నష్టాన్ని పరిశీలించేందుకు జిల్లాలో కేంద్రకమిటీ పర్యటన

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల**

**కొత్తగూడెం, ఆగస్టు 2 – ప్రభాతవార్త:**
ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదలు వల్ల దెబ్బతిన్న నష్టాన్ని పరిశీలించేందుకు జిల్లాలో కేంద్ర కమిటీ పర్యటించనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అన్నారు. బుధవారం ఐడీవోసీ కార్యాలయంలో కేంద్ర కమిటీ పర్యటనపై రెవెన్యూ, పంచాయతీరాజ్, ఇరిగేషన్, వ్యవసాయ, ఉద్యాన, ఆర్అండ్‌బీ, మిషన్ భగీరథ తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. కమిటీ పర్యటన నేపద్యంలో అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉండాలని, మండలం, క్లస్టర్ల వారీగా జరిగిన నష్టాలపై అధికారులు సమగ్ర నివేదికలతో హాజరుకావాలని అన్నారు. జరిగిన నష్టాలు గణన సందర్భంగా అధికారులు తప్పక ప్రభుత్వ మార్గదర్శకాలు, నిబంధనలను అనుసరించి ఎలాంటి పక్షపాతాలకు తావు లేకుండా నిష్పక్షపాతంగా, పారదర్శకంగా ఎంతో పకడ్బందీగా నివేదికలు తయారు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో పీవో ప్రతీక్ జైన్,



అదనపు కలెక్టర్ రాంబాబు, డీఆర్‌డీవో మధుసూధన్ రాజు, ఇరిగేషన్ ఎస్ఈ వెంకటేశ్వర్‌రెడినడ, డీపీవో రమాకాంత్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పంట నష్ట వివరాలను కేంద్ర బృందానికి వివరించిన స్పెషలాఫీసర్

### ఎస్. క్రిష్ణ ఆదిత్య, ములుగు కలెక్టర్ ఇలా త్రిపాఠి



**ములుగు, జూలై 2, ప్రభాతవార్త :**
నీట మునిగిన పంట నష్ట వివరాలను, దెబ్బతిన్న చెరువులు, రోడ్ల వివరాలను ములుగు జిల్లా స్పెషలాఫీసర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠిలు ఏడుగురు సభ్యుల కేంద్ర బృందానికి వివరించారు. ఎన్.డి.ఎం.ఏ జాయింట్ సెక్రటరీ కునాల్ సత్యార్థి (టీం లీడర్), డిప్యూటి సెక్రటరీ అనిల్ గైరోల, రీజినల్ ఆఫీసర్ కుష్వా, మినిస్ట్రీ ఆఫ్ జలశక్తి డైరెక్టర్ రమేష్ కుమార్, మినిస్ట్రీ అఫ్ అగ్రికల్చర్ జాయింట్ డైరెక్టర్ పూనుస్వామి, హైదరాబాద్ ఎన్ఆర్ఎస్పీ డైరెక్టర్ శ్రీనివాసులు, పవర్ భవ్య పాండే, ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలు, ఇండ్లు, రహదారులతో పాటు వివిధ శాఖలకు జరిగిన నష్టాన్ని పరిశీలించేందుకు పర్యటించారు. ఈ బృందం జరిగిన నష్టాన్ని కేంద్ర ప్రభుత్వానికి నివేదిస్తారు. ములుగు, భూపాలపల్లి రెండు జల్లాల్లో పర్యటన తరువాత ములుగు జిల్లా కలెక్టరేట్‌లో వరదల కారణంగా దెబ్బతిన్న, నష్టపోయిన వివరాలను కేంద్ర బృందానికి వీడియో పవర్ ద్వారా ఇలా త్రిపాఠి వివరించారు. జూలై 18 నుండి 28 వరకు 776.3 ఎంఎం వర్షం 9 మండలాల్లో కురిసిందని వివరించారు. జూలై 27 న ఒకే రోజు కురిసిన వర్షానికి పెద్ద ఎత్తున జంపన్న వాగు వరదలు రావడం ఇదే తొలిసారి అని అన్నారు. జిల్లాలో వరి 3135 ఎకరాలు, పత్తి 3020, మిర్చి 124, హార్టికల్చర్ క్రాప్స్ 38, సాండ్ కాస్టింగ్ 1450 ఎకరాలు, మొత్తం 7766 ఎకరాల పంట నష్టం జరిగిందని అన్నారు. వరదల వల్ల 54 గ్రామాలు, 27 లోతట్టు ప్రాంతాలు తీవ్రంగా నష్టపోయాయని వారికి వివరించారు. వరదలు వల్ల 17 మంది మానవ నష్టం జరిగిందని తెలిపారు. 642 జంతువులు చనిపోయాయని, 10 చెరువులు దెబ్బతిన్నవని, కెనాల్స్ 32, దొడ్ల బ్రిడ్జి, పాక్షికంగా దెబ్బతిన్నాయని కలెక్టర్ వివరించారు. పీఆర్ రోడ్లు 48, 100.5 కి.మీ ఆర్ అండ్ బి రోడ్లు 31, 24.12 కి.మీ. టిడబ్లుఈ రోడ్లు 17, 7.12 కి.మీ మొత్తం 96 రోడ్లు, 131.22 కి.మీ రోడ్లు దెబ్బ తిన్నాయని ఆమె తెలిపారు. 33 కె.వి 94, 11 కెవి 373, ఎల్టీ 621, డిటిఆర్ 172 విద్యుత్ పోల్స్ దెబ్బతిన్నాయని అన్నారు. 2300 టన్నుల చేపలు కోల్పోవడం జరిగిందన్నారు. జిల్లాలో 49 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, 5861 మందికి ఆశ్రయం కల్పించినట్లు తెలిపారు. ఎన్‌డిఆర్ఎఫ్ రెస్క్యూ టీములు పనిచేశాయని అన్నారు. ప్రైవేటు బోట్లు, స్విమ్మర్‌లను, అన్ని మండలాల్లో ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. జిల్లాలో అంచనాలకు మించి వర్షం కురిసిందని, అధికారులు సమన్వయంతో పనిచేసారని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్పీ గౌస్ ఆలం, డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జదేవ్, ఆర్డీవో కే. సత్యపాల్ రెడ్డి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ, ఈడిఎం దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అండగా ఉంటా అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా



**-ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటాం**

**-ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు**

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 2 :**
అభిమానంతో బీఆర్ఎస్ పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని, అన్ని విధాలుగా అభివృద్ధికి కృషి చేస్తానని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు మండలం గుట్టమల్లారం గ్రామంలో జరిగిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు, పినపాక నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పెద్ద ఎత్తున ఇతర పార్టీల నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. ప్రతి కార్యకర్తను కంటి రెప్పలా కాపాడుకుంటానని ఆయన అన్నారు. తొలుత గుట్టమల్లారం గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన 50 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీలో చేరగా అందరికి గులాబి కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, ఎంపీటీసీ కణితి బాబురావు, సర్పంచ్ కారం ముత్తయ్య, జావీద్ పాషా, ఆర్.రాంరెడ్డి, వట్టం రాంబాబు, తాళ్లపల్లి యాదగిరిగౌడ్, అక్కిరెడ్డి సంజీవరెడ్డి, నూకారపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కోళ్ళను మింగిన కొండచిలువ

**అశ్వారావుపేట రూరల్/ప్రభాతవార్త**



భద్రాద్రికొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం వినాయకపురం గ్రామంలో ఓ పెద్ద కొండచిలువ బుధవారం హల్‌చల్ చేసింది. స్థానిక చికెన్‌సెంటర్ యజమాని ఇర్ఫాన్ ఉదయం 7గంటల సమయంలో తన దుకాణాన్ని తెరవగానే, ఇది ప్రత్యక్షమవడంతో కంగారు పడిపోయాడు. అది అప్పటికే రెండు కోళ్ళను మింగి ఎటూ కదలలేని స్థితిలో ఉన్నది. షుమారు పదడుగులున్న ఈ పైథాన్ చూడటానికి చాలా భయంకరంగా ఉన్నది. యజమాని ఇర్ఫాన్ ఈ విషయాన్ని సంబంధిత అటవీశాఖాధికారులకు తెలయజేయడంతో, వారక్కడికి చేరుకున్నారు. మింగిన కోళ్ళను రెంటినీ కక్కించి, సమీప అటవీప్రాంతంలో ఆ కొండచిలుకను వదలిపెట్టారు. దీన్ని చూడటానికి జనం ఎగబడ్డారు.

## బట్టలు పంపిణీ చేసిన ఐటీడీఏ పీఓ

**ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త:**
గవర్నర్ ఆర్ఐటీఐ ఏటూరునాగారం ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో కొండాయి పరిసర ప్రాంతాల్లో వరదలు వచ్చి నిరాశ్రయులైన వారికి బట్టల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ అంకిత్ ఐఏఎస్, ఏపీఓ వసంతరావు, ఏఓ రఘు, గ్రామసర్పంచ్ ఈసం రామ్మూర్తి, ఐటీఐ ప్రిన్సిపాల్ పి.వెంకటేశ్వర్లు, సూపరింటెంట్ కుమారస్వామి, ఎండి.సాదిక్, విక్రమ్, ముబీన్ కుమార్, పాపారావు, నరేష్, కొండల్, రిజ్వాన బేగం, శ్రీనివాస్, కృష్ణప్రసాద్, వెంకటలక్ష్మి, ఐటిఐ స్టాఫ్ ఆధ్వర్యంలో 120 కుటుంబాలకు రూ.50వేలతో బట్టలు పంపిణీ చేయడం జరిగింది.

## గడప గడపకు కాంగ్రెస్ మేనిఫెస్టో



*తల్లాడ, ఆగస్టు 02, ప్రభాతవార్త*

మండల పరిధిలోని రంగం బంజర్ గ్రామంలో సత్తుపల్లి కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు కొండూరు సుధాకర్ ఆధ్వర్యంలో బుధవారం గడప గడపకు కాంగ్రెస్ మేనిఫెస్టో కార్యక్రమం నిర్వహించారు. గడప గడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత అమలుచేసే సంక్షేమ పథకాలను కరపత్రాల ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో లచ్చిరెడ్డి, గోపిశెట్టి వెంకటేశ్వర్లు, నారపోగు వెంకటేశ్వర్లు, ఎర్రి నరసింహారావు, తూము వెంకట నారాయణ, పైడిపల్లి రవి, పోట్రు శ్రీనివాసరావు, బానోతు నరసింహారావు, మడిపల్లి దాసు, వసంత, మడిపల్లి కోటేశ్వరరావు, మాగంటి శ్రీను, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారీ వర్షాల వలన పంటలు దెబ్బతిన్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



*కామేపల్లి, ఆగస్టు 2 ప్రభాతవార్త :*

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంటలు దెబ్బతిన్న రైతులకు ప్రభుత్వం పరిహారాన్ని అందజేసి ఆదుకోవాలని గిరిజన రైతు, బీఆర్ఎస్ మండల యువజన నాయకులు అజ్మీర రాజునాయక్ బుధవారం కోరారు.కామేపల్లి పంచాయితీ పరిధిలోని పెద్దలచ్చతండాలో కరేదా పద్దతిలో రైతులు సాగుచేసిన వరి పొలాలు వరద నీటి ప్రవాహానికి కొట్టుకుపోవడం జరిగిందన్నారు.ఆ పొలాల్లో ఇసుక మేటలు కూడా వేసి ఉన్నాయని తెలిపారు.భారీ వర్షాల వలన వరద ప్రవాహ ఉధృతికి, ఇసుక మేటల వలన తాను సాగు చేసిన 2ఎకరాల వరి పైరు కూడా కొట్టుకుపోయిందని తెలిపారు.ఈ నేపథ్యంలో పరిహారం అందజేసి ఆదుకోవాలని ప్రభుత్వం, అధికార యంత్రాంగంను ఆయన కోరారు.

## కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులను కలిసిన జడ్పీటీసీ ప్రవీణ్‌నాయక్



*కామేపల్లి, ఆగస్టు 2 ప్రభాతవార్త:*

ఇల్లందు నియోజకవర్గ నాయకులు, కామేపల్లి జడ్పీటీసీ సభ్యులు బానోత్ వెంకటప్రవీణ్‌కుమార్‌నాయక్ ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలో కర్నాటక రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ద రామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌లను బుధవారం మర్యాదపూర్వకంగా కలిసారు. సీఎల్పీ నేత భట్టివిక్రమార్క, మాజీ పార్లమెంట్ సభ్యులు, తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాజీ పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్, ఏఐసీసీ సెక్రటరి సంపత్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బోసు రాజుని కలిసి ఇల్లందు నియోజకవర్గ సమస్యలపై మాట్లాడారు.ఇల్లందులో 2సార్లు కాంగ్రెస్‌లో గెలిచి పార్టీ మారిన పరిస్థితులను వివరించడంతో పాటు 2దఫాలుగా మోసపోయి వెనుకబడిన ఇల్లందు నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.స్థానిక పరిస్థితులను అర్థం చేసుకొని కార్యకర్తల మనోభావాలకు అనుగుణంగా ఈసారి పార్టీ టికెట్‌ను కేటాయించాలని కోరారు.దానికి వారు బదులిస్తూ ఈసారి ఖచ్చితంగా పార్టీ కోసం కష్టపడిన వారికే టికెట్ దక్కుతుందని ప్రతి ఒక్కరూ సమైక్యంగా శక్తివంచన లేకుండా పార్టీ కోసం కష్టపడాలని ఏలాంటి పుకార్లను నమ్మొద్దని పార్టీ శ్రేణులకు ఆమోదయోగ్యమైన వారికే టికెట్ వస్తుందని చెప్పడం జరిగిందని వెంకటప్రవీణ్‌నాయక్ తెలిపారు.

## గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు



*ముదిగొండ, ఆగస్టు 2, ప్రభాతవార్త :*

మండలంలోని పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు వ్యాధి రాకుండా బుధవారం స్థానిక ముదిగొండ పశువైద్యశాలలో టీకాలు వేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా ఎంపీపీ సామినేని హరిప్రసాద్, వైస్ ఎంపీపీ మంకెన దామోదర్‌లు పాల్గొని ప్రారంభించారు. అనంతరం రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తమ పశువులకు గాలి కుంటు వ్యాది రాకుండా ఈ టీకాలు ఉపయోగపడతాయని ఎంపీపీ సామినేని హరిప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు రెడ్డిబోయిన శ్రీను, పునకుల నర్సయ్య, కోటేశ్వరరావు, వీరలింగం, పశువైద్య సిబ్బంది యాదగిరి, ఇందిరా, శేఖర్, గోపాలమిత్రులు, రాము, వీరనారాయణ, పొనకుల కోటేష్ యాదవ్, పొనకాల వీర శేఖర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## గుండేటి వాగును పరిశీలించిన సున్నం నాగమణి



*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:*

మండల పరిధిలోని రెడ్డిగూడెం పంచాయతీలో గల గుండేటివాగును టిపిసిసి మెంబర్ సున్నం నాగమణి బుధవారం సందర్శించారు. ప్రాజెక్టు పంట కాలువలు రెండు వైపులా బొంగ పడి నీళ్ళు వృధాగా పోతుండటాన్ని పరిశీలించారు. దీనిపై ఇరిగేషన్ డిఇతో ఆమె మాట్లాడగా ఆయన సానుకూలంగా స్పందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రైతులకు చాలా వరకూ నీళ్ళు పంట పొలాలకు అందక పోవడంతో పంటలు ఎండిపోతున్నాయని అయినా అధికార పార్టీ మొద్దునిద్ర వహిస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో తుమ్మ రాంబాబు, ఉప్పల రాజశేఖర్, జుజ్జూరు దుర్గారావు, కొప్పుల శ్రీను, కనకయ్య, మంగయ్య, రామకృష్ణ, వీరభద్రం, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల సమయంలో సెల్‌ఫోన్ వాడరాదు: డిఇఓ



*అశ్వారావుపేట టౌన్, ఆగస్టు 2 ప్రభాతవార్త:*

పాఠశాల సమయంలో ఉపాధ్యాయులు ఎవరూ సెల్‌ఫోన్‌లు వాడరాదని, అదే విధంగా సమయ పాలన పాటించాలని లేకుంటే క్రమ శిక్షణా చర్యలు తీసుకోబడతాయని డిఇఓ సోమశేఖర శర్మ పేర్కొన్నారు. స్థానిక హైస్కూల్‌లో ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు జరుగుతున్న తొలిమెట్టు శిక్షణా శిబిరాన్ని బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ బడులలో విద్యార్థుల సంఖ్య పెరగాలని అందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. విద్యార్థులలో మౌలిక సామర్థ్యాలను పెంపొందించాలని, 5వ తరగతి పూర్తయ్యేనాటికి ప్రతి విద్యార్థికి కనీసం చదవడం, రాయడం రావాలని సూచించారు. ప్రభుత్వం విద్యార్థుల కోసం తొలిమెట్టు, మన ఊరు మన బడి, ద్విభాషలో పాఠ్యపుస్తకాలు ముద్రణ వంటి ప్రత్యేక సౌకర్యాలు కల్పిస్తుందని కావున ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల కోసం కొంత సమయాన్ని త్యాగం చేయాలన్నారు. ఉపాధ్యాయులు తరగతి గదిలో నిర్వహించే పద్దతి ద్వారానే విద్యార్థి నేర్చుకోగలుగుతాడని అందుకు ఉపాధ్యాయుడు నిరంతరం నేర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కోర్సు డైరెక్టర్ ఎంఇఓ కృష్ణయ్య, నోడల్ అధికారి పి పుల్లయ్య, ఆర్‌పిలు బుచ్చిరాజు, బాలు, సిఆర్‌పిలు ప్రభాకరాచార్యులు, నాగేశ్వరావు, సోమరాజు, ఐఆర్‌పి రామారావు, మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## బీఆర్ఎస్ పార్టీలో చేరికలు



*తల్లాడ, ఆగస్టు 02, ప్రభాతవార్త*

మండల పరిధిలోని పాతపినపాక గ్రామంలో బుధవారం ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీ నుంచి 60 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై తాము పార్టీలో చేరినట్లు ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, కనగాల వెంకట్రావు, జట్పిటిసి కట్టా అజయ్‌కుమార్, డి. వెంకటలాల్, దూపాటి భద్రరాజు, శీలం కోటారెడ్డి, మువ్వా మురళి, కేతినేని చలపతిరావు, వజ్రాల రామిరెడ్డి, తేళ్ళపుట్ట స్వరాజ్యం, వజ్రాల రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 28వ రోజు కొనసాగిన కార్మికుల సమ్మె



*తల్లాడ, ఆగస్టు 02, ప్రభాతవార్త*

గ్రామపంచాయితీ కార్మికులు తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండల కేంద్రమైన తల్లాడలో చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం 28వ రోజుకు చేరింది. సమ్మె శిబిరాన్ని సిపిఎం రైతు సంఘం మండల అధ్యక్షుడు శీలం సత్యనారాయణరెడ్డి, సిఐటియు మండల అధ్యక్షుడు షేక్ మస్తాన్‌లు సందర్శించి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్. శ్రీహరి, డి. కృష్ణ, బి. కృష్ణారెడ్డి, పుల్లారావు, కె. వెంకటేశ్వర్లు, రామిరెడ్డి, డి. సత్యం, జి. రామకృష్ణ, డి. వెంకటేశ్వర్లు, టి. కృష్ణ, టి. వెంకటేశ్వర్లు, డి. బాబూరావు, బిక్షం, ఈ. పిచ్చమ్మ, సైదులు, కె. వెంకటేశ్వర్లు, బాబు, మల్లిక, లక్ష్మి, విజయ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్నేషనల్ మల్టిపుల్ అవార్డు అందుకున్న దారా శ్రీనివాసరావు



*తల్లాడ, ఆగస్టు 02, ప్రభాతవార్త*

రీజియన్ పరిధిలోని లయన్స్ క్లబ్‌లను సమర్ధవంతంగా నిర్వహిస్తున్నందుకు లయన్స్ క్లబ్ రీజినల్ చైర్మన్ దారా శ్రీనివాసరావు లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ మల్టిపుల్ అవార్డును దక్కించుకున్నారు. 2022-23 సంవత్సరానికి సంబంధించి మల్టిపుల్ 320 అవార్డును సికింద్రాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో లయన్స్ క్లబ్ గవర్నర్ తీగల మోహన్‌రావు, మల్టిపుల్ చైర్‌పర్సన్ విద్యాసాగర్‌రెడ్డి చేతుల మీదుగా అవార్డు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లయన్స్ క్లబ్ కుటుంబ సభ్యుల సహకారంతోనే అవార్డు దక్కిందని, భవిష్యత్తులో తన రీజియన్ పరిధిలోని ఉన్న 8 క్లబ్‌లను కూడా ఆదర్శంగా తీర్చిదిద్దుతానన్నారు.




## మద్యం షాపు ఏర్పాటుకు గ్రామసభ ఆమోదం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం మండలంలోని ములకపాడు గ్రామంలో ప్రభుత్వం మద్యం పాపు ఏర్పాటుకు బుధవారం ములకపాడు గ్రామపంచాయతీలో గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామసభలో 85 మంది గ్రామస్తులు పాల్గొని మద్యం షాపు ఏర్పాటుకు ఆమోదం తెలిపారు. రెండు సంవత్సరాల పాటు మద్యం షాపు నిర్వహించేందుకు ఈ గ్రామసభను నిర్వహించారు. గతంలో ఉన్న మద్యం షాపు గడువు వచ్చే నవంబర్ నెలతో ముగియనుండడంతో మరో రెండు సంవత్సరాల పాటు మద్యం షాపును కొనసాగించేందుకు ఈ గ్రామసభను నిర్వహించారు.

## సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



మండల పరిధిలోని రేగుబల్లి గ్రామంలో నూతనంగా నిర్మించే సీసీ రోడ్డు నిర్మాణ పనులకు దుమ్ముగూడెం ఎంపీపీ రేసులక్ష్మి బుధవారం శంకుస్థాపన చేశారు. రేగుబల్లి గ్రామంలో సుమారు రూ.10లక్షల నిధులతో ఈ సీసీ రోడ్డు నిర్మాణ పనులను చేపట్టారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మోహన్‌రావు, పలువురు ప్రజాప్రతినిధులు, వార్డుమెంబర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మరలా గ్రామసభను ఏర్పాటు చేయాలి

*సారపాక ప్రభాతవార్త:*

సారపాక గ్రామపంచాయతీలో మద్యం దుకాణాల అనుమతి కోసం జరిగిన గ్రామసభలో స్థానిక గిరిజనులకు సరైన సమాచారం ఇవ్వకుండా గ్రామసభ నిర్వహించడం జరిగిందని గ్వార్ బాయ్ ట్రైబల్ సేవా సంఘం అధ్యక్షులు గుగులోత్ రాంబాబు అన్నారు. ఇంత పెద్ద గ్రామపంచాయతీలో కేవలం నలుగురు గిరిజనులు మాత్రమే ఈ గ్రామసభలో పాల్గొనడం విడ్డూరం కాబట్టి ఈ గ్రామసభను రద్దు చేసి మరల గ్రామసభ ఏర్పాటు చేయాలని, అదే ప్రకారం మద్యం దుకాణాల అనుమతి తీర్మానాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నట్లు గ్రామ గిరిజన యువకులు పంచాయతీ ఈవోకి రాతపూర్వకంగా వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు భుక్య కృష్ణ, భుక్య సురేష్, భుక్య చిరంజీవి, జరుపలా రాము, సఫిర్, సునవత్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# విద్యారంగాన్ని విస్మరించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

### -పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం విజయవంతం



*భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :*

భద్రాచలం పట్టణంలో వీడియోస్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశంలో పీడీఎస్‌యూ డివిజన్ కార్యదర్శి మునిగెళ్ల శివప్రసాద్ అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సమావేశానికి రాజకీయ పార్టీలు సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంథ పార్టీ డివిజన్ కార్యదర్శి కెచ్చెల కల్పన, సీపీయం పట్టణ కార్యదర్శి గద్దం స్వామి, కాంగ్రెస్ పార్టీ పట్టణ కార్యదర్శి సరెళ్ళ నరేష్, భద్రాచలం జేఏసీ కన్వీనరన నాగేశ్వరరావు, ప్రజాసంఘాలు తెలంగాణ ప్రోగెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు రాజు, తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ జిల్లా నాయకులు, ఉపాధ్యాయ దర్శిని సంపాదకవర్గ సభ్యులు తెలంగాణ ప్రోగెసివ్ టీచర్స్ ఫెడరేషన్ మాజీ రాష్ట్ర కార్యదర్శి మునిగడప రామాచారి, రైతు సంఘం డివిజన్ కార్యదర్శి కొండా చరణ్, వ్యవసాయ కార్మిక సంఘం దాసరి సాయి తదితర ప్రజాసంఘాలు రాజకీయ పార్టీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంథ కెచ్చెల కల్పన మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలు గడుస్తున్నా విద్యా రంగానికి నిధులు కేటాయించలేదని, విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయట్లేదని, విద్యార్థులు పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని, భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో గర్ల్స్ ఆశ్రమ పాఠశాలలో బాయ్స్ టీచర్స్‌ను ఉండవద్దని విద్యార్థిని, విద్యార్థులకు న్యాయమైన విద్య అందించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. సీపీయం పార్టీ పట్టణ కార్యదర్శి గద్దం స్వామి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, జేఏసీ నాయకులు నాగేశ్వరరావులు మాట్లాడుతూ .విద్య, వైద్యంపై రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకుండా ప్రభుత్వ విద్యను, వైద్యాన్ని నీరుగారుస్తూ ప్రైవేటు కార్పొరేట్ శక్తులకు మేరుజరిగేలా రాష్ట్ర ప్రభుత్వం వ్యవస్థ ఉందని, ప్రభుత్వాలు మారినా విద్య, వైద్యాన్ని పట్టించుకోవడం లేదని, విద్యా సంస్థలకు విద్యార్థి సంఘాలను రానివ్వకపోవడం చాలా దుర్మార్గమైన చర్య అని, ఈ చర్యను తిప్పికొడుతూ పోరాటాలు నిర్వహిస్తామని తెలియజేశారు. మునిగడప రామాచారి మాట్లాడుతూ .. విద్యారంగం ప్రైవేటు, కార్పోరేట్ మయమైపోయిందని, రాష్ట్ర ప్రభుత్వం డీఈవోలను, ఎంఈవోలు లేకుండా విద్యా రంగాన్ని ముందుకు తీసుకెళ్తుందని విద్యారంగానికి సరిపడా టీచర్ పోస్టులను భర్తీ చేయాలని ఎంఈవో పోస్టులను భర్తీ చేయాలని, ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని, అనేక సమస్యలు రాష్ట్రంలో తలెత్తుతున్నాయని అన్నారు. ఈ నాడు విద్యార్థి సంఘాలను రాజకీయ నాయకులను, మీడియా ప్రతినిధులను ప్రజాసంఘాల నాయకులను విద్యా సంస్థల్లోకి అనుమతించకపోవడం అప్రజాస్వామికమని అన్నారు. రాన్ను కాలంలో రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ధర్నాలు, ర్యాలీలు చేయాలని పిలుపునిచ్చారు. రౌంట్ టేబుల్ సమావేశానికి మద్దతు తెలియజేశారు. వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ కార్యదర్శి దాసరి సాయి మాట్లాడుతూ .. విద్యార్థి సంఘాలను రానివ్వకపోవడానికి కారణం రాష్ట్ర ప్రభుత్వం తప్పుడు విధానాలయ బయటపడతాయని, సమస్యలను వెలుగులోకి వస్తాయని, వచ్చిన సమస్యలతో పోరాటాలు నిర్వహిస్తారిన, జులను చైతన్యవంతం చేస్తారని, భయంతో విద్యార్థి సంఘాలను, రాజకీయ నాయకులను, మీడియా ప్రతినిధులను రానివ్వవద్దని ఆదేశాలు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, రానున్న కాలంలో పీడీఎస్‌యూ చేసే పోరాటాల్లో మద్దతుగా ఉంటామని తెలియజేశారు. ఈ సమస్యలు పీడీఎస్‌యూ తరుపున ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని, విద్యార్థి సంఘాలను లోనికి రానివ్వడం లేదని, సమస్యల పోరాటం వరకు రాజీలేని పోరాటం నిర్వహిస్తామని పీడీఎస్‌యూ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తుందని అన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడికి పరామర్శ

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అన్నెం సత్యనారాయణమూర్తిని దుమ్ముగూడెం జడ్పీటీసీ తెల్లం సీతమ్మ బుధవారం పరామర్శించారు. ఇటీవల కాలుకు శస్త్ర చికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న అన్నెం సత్యనారాయణ మూర్తిని పరామర్శించి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు.త్వరగా ఆమె ఆకాంక్షించారు. పలువురు రాజకీయ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## చెరువులో పడి ఫీల్డ్ అసిస్టెంట్ మృతి

*రఘునాథపల్లి, ఆగస్టు 2 (ప్రభాతవార్త) :*

చెరువులోపడి ఫీల్డ్ అసిస్టెంట్ మృతిచెందిన సంఘటన బుధవారం మండలంలోని కోడూరు గ్రామంలో జరిగింది. పోలీసుల వివరాలు కోడూరు గ్రామానికిచెందిన పూజారి యాకస్వామి (37) ఫీల్డ్ అసిస్టెంట్‌గా పనిచేస్తూ జీవనం కొనసాగించేవాడు. ఆదివారం ఉదయం 10గంటలకు బయటకు వెళ్తున్నానని తన చిన్న కూతురుతో చెప్పి వెళ్లాడు. రాత్రి ఇంటికి తిరిగి రాకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు సోమవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మిస్సింగ్ కేస్‌పెట్టారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు అతని ఆచూకి కనుగొనే ప్రయత్నంలో ఉన్నారు. బుధవారం కోడూరు పెద్దచెరువు కట్టపై అటుగా వెళ్లుతున్న రైతులకు అతని బైకు కనిపించింది. దీంతో చుట్టుపక్కల వెతుకగా చెరువులో తేలిన శవం కనిపించింది. పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని బయటకు తీసి తప్పిపోయిన యాకస్వామిగా గుర్తించారు. మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## బండారు చంద్రరావు ట్రస్ట్ ఆధ్వర్యంలో బ్రెడ్స్ పంపిణీ

*భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:*



భద్రాచలం పట్టణంలో గోళ్ళగట్ట రోడ్‌లో నిర్వహిస్తున్న కారుణ్య చైల్డ్ కేర్ సెంటర్‌లో ఉంటున్న 45 మంది విద్యార్థులకు బండారు చంద్రరావు(బిసిఆర్) ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం బ్రెడ్స్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ట్రస్ట్ రాష్ట్ర నిర్వాహకులు మచ్చా వెంకటేశ్వర్లు విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ట్రస్ట్ చేస్తున్న సేవలు వివరించారు. విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలు అందుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కన్వీనర్ బండారు శరత్‌బాబు అధ్యక్షతన మీటింగ్ జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహకులు గద్దం స్వామి, సున్నం గంగా, జి.లక్ష్మీకాంత్, జి.రామరాజు, సంస్థ నిర్వాహకులు ఏ.సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

*పాలకుర్తి, ఆగస్టు 2 (ప్రభాతవార్త) :*

గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతిచెందిన సంఘటన మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. ఎస్ఐ శ్రీకాంత్ కథనం ప్రకారం మండలకేంద్రానికి చెందిన మస్కు అంజనేయులు(40) పాలకుర్తి నుంచి జనగామకు వెళ్లుతుండగా పాలకుర్తి శివారులో గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో తలకు,కాళ్లకు తీవ్రమైన గాయాలు కావడంతో వైద్యపరీక్షల నిమిత్తం వరంగల్‌కు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందినట్లు ఆయన చెప్పారు. మృతుడి కుమారుడు రాజేష్ ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. మృతుడికి భార్య, పిల్లలు ఉన్నారు.

# అమృత్‌భారత్' కింద మధిర స్టేషన్‌కు రూ.25.4కోట్లు

**- ఫలించిన ఎంపి నామా కృషి**

*మధిర,ఆగస్టు2(ప్రభాతవార్త)*

కేంద్రప్రభుత్వం రైల్వే మంత్రిత్వశాఖ ఖమ్మం పార్లమెంట్ పరిధిలోని ఖమ్మం,మధిర రైల్వే స్టేషన్లను ఆధునీకీకరించే దిశలో భాగంగా అమృత్‌భారత్ పథకం కింద రూ.50.80కోట్లు మంజూరయ్యాయి. ఖమ్మం పార్లమెంట్ సభ్యులు బిఆర్ఎస్ పార్లమెంటరీపార్టీ నాయకుడు నామానాగేశ్వరరావు చేసిన కృషి ఫలితంగా ఖమ్మం ఎంపి నియోజకవర్గం పరిధిలోని రైల్వేస్టేషన్ల ఆధునికీకరణతో పాటు ప్రయాణీకుల సౌకర్యార్థం ఎక్స్‌ప్రెస్,సూపర్‌ఫాస్ట్ రైళ్ళను నడపాలని, ప్రధానంగా ఖమ్మం,మధిర స్టేషన్లలో గతంలో లాగానే రైళ్ళరాకపోకల సందర్భంగా నిలుపుదలలను యదాతథంగా కొనసాగించాలని ఆయన పలుమార్లు రైల్వేశాఖ మంత్రికి, బోర్డ్ సమావేశాలలో విన్నవించిన సంగతి విధితమే. ఆయన కృషి ఫలితంగా భద్రాచలంరోడ్ (కొత్తగూడెం) స్టేషన్‌కు గతంలోనే నిధులు మంజూరుకాగా, ప్రస్తుతం మరోమారు ఖమ్మంస్టేషన్‌కు, తొలివిడతగా మధిర స్టేషన్‌కు నిధులు మంజూరు చేయడం పట్ల అలాగే ఈప్రాంతానికి చెందిన అన్నివర్గాల ప్రజలు హర్షాతిరేకాలు,ఎంపి నామాకు కృతజ్ఞతలు వ్యక్తంచేస్తున్నారు. అలాగే మధిర స్టేషన్‌మీదుగా నడిచే రైళ్ళను నిలుపుదల చేసే చర్యలపై దృష్టిసారించాలని, కొత్తగా ప్రతిపాదించిన చార్మినార్,నవజీవన్ రైళ్ళను మధిరలో స్టాపింగ్‌ను కల్పించాలని, ఎప్పటినుండో పెండింగ్‌లో ఉన్న అండర్‌పాస్ నిర్మాణాన్ని చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.





**వందేభారత్‌కు స్టాఫ్ కల్పించాలి -డా.వాసిరెడ్డి**

: మధిర స్టేషన్ ఆధునికీకరణకు ప్రత్యేకంగా నిధులు కేటాయించడం హర్షనీయమని తెదేపా ఖమ్మంపార్లమెంటరీ కన్వీనర్ డా.వాసిరెడ్డి రామనాథం పేర్కొన్నారు. ప్రతిపాదనలో ఉన్న అన్ని పెండింగ్ సమస్యలతో పాటు,కొత్తగా వందేభారత్ రైలుకు మధిరలో స్టాప్‌ను ఇవ్వాలని ఆయన కోరారు.




## తల్లిపాలే బిడ్డకు ఆరోగ్యకరం



*చింతకాని, ఆగస్టు 2, ప్రభాతవార్త :*

తల్లిపాలే బిడ్డకు ఆరోగ్యకరమని నాగులవంచ సెక్టార్ సూపర్‌వైజర్ పద్మావతి తెలిపారు. మండల పరిధిలోని తిమ్మినేనిపాలెం అంగన్వాడీ 1వ సెంటర్‌లో నిర్వహించిన తల్లిపాల వారోత్సవానికి ఆమె బుధవారం హాజరైనారు. ఈ సందర్భంగా పద్మావతీ మాట్లాడుతూ.... అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లిపాలు అందించడం వల్ల శ్రేష్టమైనటువంటి ఆరోగ్యాన్ని బిడ్డ కలిగి ఉంటారని ఆమె అన్నారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు నిత్యం పౌష్టిక ఆహారం తీసుకోవడం వల్ల పరిపూర్ణమైన పరిపుష్టి బిడ్డకు అందుతుందని ఆమె సూచించారు. అంతే కాకుండా ఆకుకూరలు, గుడ్లు, పాలు తీసుకోవడం వల్ల గర్భంలో బిడ్డ అవయవాలకు శక్తిని అందించగలుగుతామన్నారు. ఈ సందర్భంలో చిన్న పిల్లలకు అక్షరాభ్యాసం నేర్పించారు. అనంతరం గర్భిణీలు బాలింతలకు పౌష్టికాహారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దమ్మలపాటి శ్రీదేవి, అంగన్వాడీ టీచర్ కుంభ అరుణ, అంగన్వాడీ కార్యకర్త షేక్ కరిష్మా, గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డకు అమృతం లాంటివి



*మరిపెడ, ఆగస్టు02, ప్రభాతవార్త*

తల్లిపాలు బిడ్డకు అమృతం లాంటివని ఐసిడిఎస్ ఉల్లెపల్లి సెక్టార్ సూపర్‌వైజర్ పద్మ అన్నారు. బుధవారం ఉల్లెపల్లి శివారు మాలోతుతండాలో అంగన్వాడి కేంద్రం టీచర్ రాసమల్ల కోటేశ్వరి ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సూపర్‌వైజర్ పద్మ తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. చిన్నారులకు అన్నప్రసానతో పాటు అక్షరాభ్యాసం నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. పుట్టిన బిడ్డకు ముర్రుపాలు తాగించాలన్నారు. తల్లిపాలతో పిల్లలకు రోగనిరోధకశక్తి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్ మధు, హెల్పర్ భారతి, గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ నాయకులను అరెస్ట్‌చేయడం హేయమైన చర్య



*కురవి, ఆగస్టు02, ప్రభాతవార్త*

ఛలో రాజ్‌భవన్ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకత్వాన్ని అక్రమంగా అరెస్ట్‌చేయడం హేయమైన చర్య అని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఎస్ఎఫ్ఐ మరిపెడ డివిజన్ కార్యదర్శి గంధసిరి జ్యోతిబసు అన్నారు. బుధవారం నాయకులతో కలిసి కురవి మండలకేంద్రంలో నిరసన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రశ్నించే గొంతుకను అరెస్ట్‌చేయడం ఎంతవరకు సమంజసం అన్నారు. నూతన జాతీయ విద్యావిధానం-2020ని వెంటనే రద్దుచేయాలని డిమాండ్ చేశారు. అనంతరం గత కొన్నిరోజులుగా సమ్మె చేస్తున్న పంచాయతీ కార్మికుల శిభిరానికి చేరుకొని వారికి మద్దతు తెలిపారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు.

## సబ్బండ వర్గాలకు సిఎం కేసీఆర్ అండ

*మహబూబాబాద్, ఆగస్టు02, ప్రభాతవార్త*

రాష్ట్రంలో అనేక రకాల సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి సబ్బండ వర్గాలకు సిఎం కేసీఆర్ అండగా నిలుస్తున్నారని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డు కురవిరోడ్ సమీపంలో టి.యు.ఎఫ్.ఐ.డి.సి నిధుల నుండి రూ.2కోట్లతో నిర్మిస్తున్న మోడ్రన్ దోబీఘాట్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నిత్యం ప్రజల కష్టసుఖాల గురించి ఆలోచించే సిఎం కేసీఆర్ వారికి నిత్యజీవితంలో ఉపయోగపడే విధంగా ప్రణాళికలు రూపొందించి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న మహనీయుడని కొనియాడారు. రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలు అభివృద్ధిపథంలో దూసుకుపోతున్నారని ఇదంతా సిఎం కేసీఆర్ చల్లని చలువే అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, కమీషనర్ ప్రసన్నరాణి, గద్దె రవి, చిట్యాల జనార్దన్, గోగుల రాజు, కర్పూరపు పద్మ, బుజ్జి వెంకన్న, బాలునాయక్, నిమ్మల శ్రీనివాస్, సురేష్, దౌలగర్‌శంకర్, ఎంబాల శివకుమార్, బిఆర్ఎస్ నాయకులు, రజక కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### పంప్‌హౌజ్ విద్యుత్ సమస్యతో నిలిచిపోయిన నీరు

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, ఆగస్టు02, ప్రభాతవార్త*

మున్సిపాలిటి పరిధిలోని గోపాలపురం కాలనీలో ఉన్న మిషన్ భగీరథ పంప్‌హౌజ్ వద్ద విద్యుత్ సమస్యతో మోటార్లు ఆగిపోయి నీటిసరఫరా నిలిచిపోయినందున బుధవారం మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి కమీషనర్ ప్రసన్నరాణితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యుత్, మిషన్ భగీరథ ఎన్‌సిసి అధికారులను పిలిపించి విద్యుత్ ప్యానెల్ బోర్డులను పరిశీలించి వారితో మాట్లాడి సమస్యను వెంటనే పరిష్కరించాలన్నారు. అలాగే ప్రజలకు ఇబ్బంది లేకుండా ప్రత్యమ్నాయంగా వాటర్ ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయాలని మున్సిపల్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆయన వెంట మున్సిపల్ ఎఈ సురేష్, విద్యుత్ ఎఈ సంగీత, మిషన్‌భగీరథ ఎన్‌సిసి ఎస్‌పియం రమణరావు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## నీలికుర్తి వాసి ఖమ్మంలో మృతి

*మరిపెడ,ఆగస్టు02, ప్రభాతవార్త*

మండలంలోని నీలికుర్తి గ్రామానికి చెందిన పాక బిక్షం కుమార్తె శ్రీకన్య(30) ఖమ్మంలో నివసిస్తూ వైరాలోని హెచ్.బి గ్యాస్ గోదాంలో పనిచేస్తుంది. ఈ క్రమంలో తన స్నేహితురాలైన నునావత్ రాణితో కలిసి బైక్‌పై ఖమ్మం నుండి వైరాకు వెళ్తుండగా టేకులపల్లి బ్రిడ్జి సమీపంలో శ్రీ సర్కిల్ వద్ద ఎదురుగా లారీ అతివేగంగా వచ్చి ఢీకొనడంతో శ్రీకన్య అక్కడికక్కడే మృతిచెందగా నూనావత్ రాణికి తీవ్ర గాయాలు కాగా ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దీంతో తల్లిదండ్రులు కన్నీటి పర్యంతం అయ్యారు.



## 9 నుండి సమ్మెబాటలో మధ్యాహ్నభోజన వర్కర్‌లు



*మధిర,ఆగస్టు2(ప్రభాతవార్త)*

మధ్యాహ్నభోజన కార్మికులకు చెల్లించాల్సిన బకాయిలను చెల్లించకుంటే ఈనెల 9నుండి వంటను బంద్‌చేస్తామని పేర్కొంటూ బుధవారం సిఐటి యు ఆధ్వర్యంలో ఎంఇవోకై.ప్రభాకర్‌కు సమ్మెనోటీస్‌ను అందచేసారు. ప్రస్తుతం పెరిగిన ధరలకు అనుగుణంగా ప్రభుత్వం చెల్లిస్తున్న మొత్తాలను సవరించాలని, బకాయిలతో అరకొర ఆర్థిక పరిస్థితులతో పిల్లలకు వంటచేసే పరిస్థితులు లేక అప్పులపాలవుతున్నారని నాయకులు పడికంటి మురళి, వీరాచారాఇ, కృష్ణకుమారి,చిన్నిరమాదేవి, ధనలక్ష్మి, సీతారామ,కనకలక్ష్మి,ఫర్జాన్‌బేగం,మస్తాన్‌బీ తదితరులు పేర్కొన్నారు. ప్రభుత్వం తక్షణమే బకాయిలను చెల్లించాలని వారు డిమాండ్‌చేసారు.

## బాలామృతం, కోడిగుడ్ల పంపిణీ

*కురవి, ఆగస్టు02, ప్రభాతవార్త*



మండలంలోని బిబినాయక్‌తండా గ్రామపంచాయతీ అంగన్వాడి కేంద్రంలో బాలింతలు, గర్భిణీలకు బుధవారం బాలామృతం, కోడిగుడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన సర్పంచ్ బోడ శ్రీను మాట్లాడుతూ.. ప్రభుత్వం కల్పించే సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామకార్యదర్శి వెంకటేశ్వర్లు, అంగన్వాడి టీచర్లు బోడ పద్మ, భూక్యా సరోజ, మాలోతు శారధ, ఆయాలు, పిల్లలు పాల్గొన్నారు.




## ఇద్దరికి జైలుశిక్ష

కొత్తగూడెం లీగల్, ఆగష్టు 2 - (ప్రభాతవార్త):

కొత్తగూడెం ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి భానుమతి బుధవారం ఇద్దరికి జైలు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు. కేసు వివరాలిలా ఉన్నాయి... కొత్తగూడెం పట్టణానికి చెందిన నివాసి పల్లపు మల్లేష్ తన అక్క బండారి కృష్ణవేణి, బండారి శ్రీనివాస్‌కు 20 సంవత్సరాల క్రితం ఇచ్చి ప్రేమ వివాహం చేసుకుందని వారికి రవి కిరణ్, రోజారాణి ఇద్దరు పిల్లలు ఉన్నారని, గత మూడు సంవత్సరాల నుంచి తన బావ బండారి శ్రీనివాస్ వారి ఇంటి దగ్గరే ఉంటున్న భర్త చనిపోయిన బోసె శారదతో అక్రమ సంబంధం పెట్టుకొని తన అక్క కృష్ణవేణిని మానసికంగా శారీరకంగా వేదింపులకు గురి చేస్తున్నాడని కుల పెద్దల సమక్షంలో పంచాయతీ జరిపించి మందలించినప్పటికీ వారిలో మార్పు రాలేదని 2017 మే 29న మధ్యాహ్నం తన అక్క కృష్ణవేణికి బోసె శారదకు ఈ అక్రమ సంబంధం విషయమై వాగ్వివాదం జరిగి శారద నీవెందుకు బ్రతికున్నావు చనిపోతే మా ఇద్దరి మధ్య అడ్డు తొలుగుతుందని అన్నందుకు మనస్థాపానికి గురై తన అక్క కృష్ణవేణి తన ఇంట్లోకి వెళ్లి తలుపులు వేసుకొని బీరెతో ఉరి పెట్టుకొని చనిపోయింది. ఈ విషయంపై బోసె శారద, మల్లేష్‌లపై ఫిర్యాదు చేశారు. కోర్టులో 14 మంది సాక్షులను విచారించారు. అనంతరం శారద, మల్లేష్‌లపై నేరం రుజువు కావడంతో ఇద్దరికీ మూడు సంవత్సరాలు జైలు శిక్ష, రూ.3 వేలు జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరపున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ మీరా ఫిర్దౌశి నిర్వహించారు. కోర్టు లైజన్ ఆఫీసర్ ఎన్. వీరబాబు, కోర్టు డ్యూటీ ఆఫీసర్ రవిలు సహకరించారు.

## మొక్కలు నాటిన చైర్‌పర్సన్ సీతాలక్ష్మి

కొత్తగూడెం మున్సిపాలిటీ, ఆగష్టు 2 - (ప్రభాతవార్త):



మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా కొత్తగూడెం పట్టణంలో జరిగాయి. తెలంగాణకు హరితహారంలో భాగంగా నర్సరీ మొకనకల పెంపకం టీఎన్‌జీవోస్ ఖాళీ స్థలంలో 28వ వార్డులో 400 మొక్కలు నాటారు. ముందుగా మున్సిపల్ అధికారుల ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి చైర్‌పర్సన్ మొక్క నాటారు. అనంతరం కౌన్సిలర్లు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 11మెన్ కమిటీ మెంబర్ కాపు కృష్ణ, మున్సిపల్ మేనేజర్ సత్యనారాయణ, డీఈ రవికుమార్, ఆర్‌ఐ చందు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు చౌహాన్ చారి, కౌనిసలర్లు ధర్మరాజు పరమేష్ యాదవ్, ప్రసాద్ బాబు, అనీల్, లక్ష్మణ్, రుక్మాంగదర్, బండారి, భూక్యా శ్రీను, జమలయ్య, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## రేపు సీపీఆర్ఎంఎస్ ఎన్ఈ బోర్డాఫ్ ట్రస్టు సమావేశం

కొత్తగూడెం, ఆగష్టు 2 - (ప్రభాతవార్త):



కాంట్రిబ్యూటరీ పోస్టు రిటైర్మెంట్ మెడికేర్ స్కీం - నాన్ ఎగ్జిక్యూటీవ్ సమావేశం వెంటనే నిర్వహించాలని అఖిల భారతీయ ఖదాన్ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) తరపున పి.మాధవ్ నాయక్, కోలిండియా డైరెక్టర్ పర్సనల్‌కు గల నెల 17వ తేదీన కోలిండియా డైరెక్టర్ పర్సనల్‌కు లెటర్ రాశారు వెంటనే సమావేశం నిర్వహించాలని ఆయన కోరిన లేఖకు స్పందిస్తూ ఈ నెల 4వ తేదీన కోల్‌కత్తాలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన చెప్పారు. బీఎంఎస్ తరపున మాధవ్ నాయక్ హాజరై బొగ్గుగని కార్మికులు, పదవీ విరమణ తర్వాత వైద్య సౌకర్యానికి సంబంధించిన అనేక ఇబ్బందులను, సీనకం ఉన్న లోటుపాట్లు బోర్డాఫ్ ట్రస్టు మీటింగ్‌లో చర్చించి తగిన నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు.

# జిల్లా కేంద్రంలోని వార్డుల్లో పరిస్థితులు దారుణం

- కనీస సౌకర్యాలు శూన్యం
- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్

కొత్తగూడెం, ఆగష్టు 2 - (ప్రభాతవార్త):




జనాభాలో 90 శాతం వరకు ఉన్న బహుజనులకు రాజ్యాధికారం కల్పించాలనే లక్ష్యంతో గత నెల రోజులుగా ఇంటింటికి బీఎస్పీ కార్యక్రమాన్ని నిర్వహిసునతన్నట్లు పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ స్పష్టం చేశారు. ఇందులో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని మూడో వార్డులో పార్టీ శ్రేణులతో ఆయన పర్యటించారు. వార్డులో కనీసం తాగునీరు కానీ, రహదారి సౌకర్యం కానీ సక్రమంగా లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో కొన్ని రాజకీయ పార్టీల నాయకులు ప్రజల మధ్య లేకుండా కేవలం లాబీయింగ్‌ల ద్వారా ఎమ్మెల్యే టిక్కెట్లను సంపాదించుకొని నోట్ల కట్టలతో ఓట్లను వేయించుకోవచ్చని భ్రమలో తిరుగుతున్నారని ఆక్షేపించారు. అవినీతి అక్రమాలకు పాల్పడి దొడ్డిదారిలో సంపాదించిన కోట్ల రూపాయలన ఎన్నికల్లో ఖర్చు చేసి ఎమ్మెల్యేలుగా గెలవచ్చునని అనుకుంటున్నారని, వచ్చే ఎన్నికల్లో తనకు అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సలహాదారు గంధం మల్లికార్జునరావు, సాయి, అసెంబ్లీ అధ్యక్షుడు నాగుల రవికుమార్, పూజల ప్రసాద్, ఆవాల ప్రవీణ్ కుమార్, బింగు రాము పాల్గొన్నారు.

## ఘనంగా మిర్యాల రాజిరెడ్డి జన్మదిన వేడుకలు

కొత్తగూడెం, ఆగష్టు 2 - (ప్రభాతవార్త):



టీబీజీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి జన్మదిన వేడుకలను రామవరంలోని ఆ సంఘం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. మొక్కలు నాటారు. ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ... రాజిరెడ్డి టీబీజీకేఎస్ యూనియన్‌కు ఎనలేని సేవలు చేశారని, తెలంగాణ ఉద్యమంలో పాల్గొని టీబీజీకేఎస్ గెలవడానికి కృషి ఎంతో చేశారని అన్నారు. రాబోయే రోజుల్లో ఎన్నికలు ఎప్పుడువచ్చినా టీబీజీకేఎస్‌ను గెలిపించే బాధ్యత రాజిరెడ్డి అన్నపై ఉందని అన్నారు. రీజినల్ సెక్రటరీ కూసన వీరభద్రం, గోవు కుమార్ స్వామి, విప్లవ్, జల్లి కిరణ్, నిమ్మల రాజేశ్వరరావు, భీముడు, చిలక రాజయ్య, గౌస్, సత్తార్‌పాషా, చెరిపల్లి నాగరాజు, శనిగరపు కుమార్, నటరాజ్, సుద్దాల నరసింగం, గురుమూర్తి, శంకర్‌బాబు, సవీర్, చాట్ల రామారావు, ప్రకాష్,ఎన్‌వీ రావు, కలవల శ్రీనివాస్, శ్రీనివాస్, పాల్గొన్నారు.

## ట్రాక్టర్లు దమ్ముచక్రాలతో తారురోడ్లపై తిరిగితే కఠినచర్యలు

అశ్వాపురం,ఆగష్టు02,(ప్రభాతవార్త):

వానాకాలం వరినాట్లు ప్రారంభమైన నేపథ్యంలో మండలపరిధిలోని ట్రాక్టర్లు దమ్ముచక్రాలతో తారురోడ్లపై తిరిగితే కఠినచర్యలు చేపడతామని సీఐ రవీందర్ అన్నారు.ఇటీవల నూతనంగా ఎస్‌హెచ్ఓ బాధ్యతలు స్వీకరించిన ఆయన బుధవారం పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దమ్ముచక్రాలకు పట్టాలు అమర్చుకొని తారు రోడ్లపై నడపాలని,లేనియెడల ట్రాక్టర్ డ్రైవర్ యజమానిపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు. వచ్చేది ఎన్నికల కాలం అయినందున మండలప్రజలు శాంతిభద్రతలకు సహకరించాలని, అతిక్రమించినవారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## నూతన ఆర్డీవోగా బాధ్యతలు చేపట్టిన వాసం రామ్మూర్తి

స్టేషన్‌ఘన్‌పూర్, ఆగష్టు 2 (ప్రభాతవార్త) :

డివిజన్‌కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవోగా విధులు నిర్వహించిన కృష్ణవేణి నర్సంపేటకు బదిలీ అయ్యారు. ఆస్థానంలో స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవోగా వాసం రామ్మూర్తి బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ తాను గతంలో జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్, నర్సంపేట మండలాల తహసీల్దార్‌గా విధులు నిర్వహించడం జరిగిందన్నారు. పదోన్నతిపై స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవోగా బాధ్యతలు చేపట్టడం జరిగిందన్నారు. పాలన పరంగా భూములకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని తెలిపారు. సమస్యల పరిష్కారానికి ప్రతీ ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు.


## ఓపెన్‌స్కూల్‌ను సద్వినియోగం చేసుకోవాలి

జఫర్‌గడ్, ఆగష్టు 2 (ప్రభాతవార్త) :

అర్ధాంతరంగా చదువు ఆపేసిన వారికి ఓపెన్ స్కూల్ విద్యావిధానం ఓ వరం అని జిల్లాపరిషత్ హైస్కూల్ జఫర్‌గడ్ హెచ్ఎం చాడ గణేష్‌రెడ్డి అన్నారు. బుధవారం పాఠశాల ఆవరణలో ఓపెన్‌స్కూల్ ప్రవేశాలకు సంబంధించిన పోస్టర్లను ఓపెన్‌స్కూల్ ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ మురాల శంకర్రావుతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈసందర్భంగా జఫర్గడ్ హైస్కూల్ ఇన్‌చార్జి హెచ్ఎం చాడ గణేష్‌రెడ్డి మాట్లాడుతూ ఓపెన్‌స్కూల్ విద్య సులభంగా ఉంటుందని ఆసక్తి ఉన్న అభ్యర్థులు టెన్త్, ఇంటర్‌లో ప్రవేశాలు పొందవచ్చని సూచించారు. ప్రవేశాలు పొందేవారు జడ్పీ పాఠశాల అధ్యయన కేంద్రంలో సంప్రదించి వారి సూచనల మేరకు ఆన్‌లైన్‌లో ఫీజు చెల్లించి ప్రవేశం పొందాలన్నారు. ఆగస్టు 10వరకు గడువు ఉందని, అపరాధ రుసుముతో ఆగస్టు 31వరకు అవకాశ ఉంటుందని తెలిపారు. మిగతా వివరాలకు ఇన్‌చార్జి హెచ్ఎం 9849078790నంబర్‌ను సంప్రదించలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వి.వేణుగోపాల్, బాల్రప్రతాప్‌రెడ్డి, శ్రవణ్‌కుమార్, శ్రీలత, సుస్మిత, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుబంధు పైకాన్ని పాత బకాయిల కింద జమ చేసుకోవద్దు: కొత్వాల

పాల్వంచ, ఆగష్టు 2 - (ప్రభాతవార్త):



రైతుల బాగోగుల కోసం పెట్టుబడి సాయం కింద కేసీఆర్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాకరంగా చేపట్టిన రైతుబంధు సాయాన్ని బ్యాంకు అధికారులు పాత బకాయిల కింద జమ చేసుకోవడం అన్యాయమని, పైకాన్ని వెంటనే రైతులకు చెల్లించకపోతే ఆందోళన చేస్తామని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు హెచ్చరించారు. పాల్వంచ మండల పరిధిలోని సోములగూడెం పంచాయతీ కమ్మరిగూడెం గ్రామ రైతులకు ఇటీవల మంజూరైన రైతుబంధు పైకం పాల్వంచ యూనియన్ బ్యాంకులో ఉన్న రైతుల ఖాతాల్లో జమ అయిందని, రైతుబంధ పైకం కోసం రైతులు బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు చేస్తున్నారని, ఈ విషయాన్ని కొత్వాలకు వివరించారు. దీంతో ఆయన స్పందించి వెంటనే బ్యాంకు మేనేజర్ శ్రీకాంత్‌ను నిలదీశారు. రైతుబంధు పెట్టుబడి సాయాన్ని బ్యాంకులు అప్పుల్లో జమ చేసుకోవద్దని, సాక్షాత్తు సీఎం మంత్రి హరీష్‌రావు బ్యాంకు అధికారులను ఆదేశించినా బాకీ కింద జమ చేసుకోవడం క్షమించరానిదని అన్నారు. ఆసరా పింఛన్లు, ఉపాధి హామీ వందరోజుల పథకం, పీఎం కిసాన్ పథకం బ్యాంకుల్లో జమ అయిన పైకాన్ని అప్పు కింద జమ చేసుకోవడం విచారకరమని అన్నారు. అనంతరం ఆ పైకాన్ని సదరు రైతులకు ఆయన అందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జమనమల వీరస్వామి, కందుకూరి రాము, సోయం రాజేష్, బొందిల రాంబాబు, సోయం లీలాకృష్ణ, ఎలికా వెంకట్రావ్, సొసైటీ సీఈవో లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# గులాబీ గూటికి 80 కుటుంబాలు

**- కండువాలు కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే హరిప్రియ నాయక్**

*ఇల్లెందు రూరల్, ఆగస్టు 2 - ప్రభాతవార్త:*



ఇల్లెందు మండలంలోని ముత్తారపు కట్ట మసిబాగు గ్రామాల నుంచి భారీగా టీఆర్ఎస్ పార్టీలో చేరికలు జరిగాయి. ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ ఆధ్వర్యంలో ప్రభుత్వం చేపడుతున్నటువంటి అనేక పథకాలను ఆకర్షితులై ప్రజలు గులాబీ గూటికి చేరుతున్నారని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు నాటి నుంచి ప్రజలకు ఎంతో సౌకర్యవంతమైన సదుపాయాలను ప్రభుత్వం చేకూర్చిందని అన్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి ఆమె కండువాలు కప్పి ఆహ్వానించారు. అనాది కాలం నుంచి గ్రామాల్లో ఎటువంటి సదుపాయాలు, సౌకర్యాలు జరగలేదని, నేడు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి ప్రతీ గ్రామానికి ప్రతీ పల్లెకు లబ్ది చేకూర్చిన ఘనత సీఎం కేసీఆర్ వల్లనే సాధ్యపడిందని అన్నారు. మరెన్నో జరిగినటువంటి సదుపాయాలను ప్రజలు అర్ధం చేసుకొని గులాబీ గూటికి చేరుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా మసివాగు ధర్మారం తండాల్లో వ్యవసాయ క్షేత్రంలో ఆడపడుచులతో కలిసి ఎమ్మెల్యే వరి నాటు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దాస్యం ప్రమోద్, పులిగళ్ల మాధవరావు, జనగాం కృష్ణ, ముత్తారపుకట్ట సర్పంచ్ మంకిడి కృష్ణ, లస్కర్ తదితరులు పాల్గొన్నారు.




## తొలిమెట్టు శిక్షణ కార్యక్రమం ప్రారంభం

*జూలూరుపాడు, ఆగస్టు 2 - ప్రభాతవార్త:*



తొలిమెట్టు శిక్షణ కార్యక్రమాలను బుధవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రారంభించారు. జిల్లా విద్యాధికారి ఆదేశాల మేరకు శిక్షణ కార్యక్రమం ఈ నెల 8వ తేదీ వరకు కొనసాగుతుందని ఎంఈవో వెంకట్ తెలిపారు. మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులకు తెలుగు, గణితం, ఆంగ్లంలో బోధన తీరు మెళకువలను వివరించనున్నటుల ఆయన చెప్పారు. పడమటి నర్సాపురం హెచ్ఎం దుర్గాప్రసాద్, స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం రామిశెట్టి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఒడ్డుగూడెం పంచాయతీలో రికార్డులు తనిఖీ చేసిన ఎంపీడీవో

*ఇల్లెందు రూరల్, ఆగస్టు 2 - ప్రభాతవార్త:*



మండలంలోని ఒడ్డుగూడెం పంచాయతీ కార్యాల యాన్ని ఎంపీడీవో బాలరాజు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి పారిశుధ్య పనులు ముమ్మరంగా సాగుతున్నా యా లేదా అంటూ పారిశుధ్య కార్మికు లతో మాట్లాడారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య పనులు చేయాలని, ప్రతీ బజారు పరిశుభ్రంగా ఉంచాలని, నీటి గుంటలు ఉన్న చోట బ్లీచింగ్, శ్యానిటైజర్ తప్పనిసరిగా వేయాలని, పల్లె ప్రకృతి వనం, శ్మశాన వాటికను పరిశీలిస్తూ వాటిలో ఉన్నటువంటి మొక్కలను జాగ్రత్తగా ఉంచాలని అన్నారు. పంచాయతీ కార్యదర్శి మల్లేష్ పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన టీవీపీఎస్ నాయకులు

*కొత్తగూడెం, ఆగస్టు 2 - ప్రభాతవార్త:*

జిల్లా కలెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ ప్రియాంక ఆలా ను టీవీపీఎస్ నాయకులు బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందించారు. దివ్యాంగులకు అన్ని విధాల చేయూతను అందించాలని కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో టీవీపీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు గుండవనేని సతీష్, మేడీ ప్రవీణ్, కాటి నాగేశ్వరరావు, కళాబాబు, రెడ్డి, గట్ల రమేష్, సున్నం కరుణాకర్, సుధాకర్, మౌలానా, కోటి తదితరులు పాల్గొన్నారు.

## పినపాక నియోజకవర్గంలో పర్యటించిన మాలమహానాడు జిల్లా నాయకులు

*కొత్తగూడెం టౌన్, ఆగస్టు 2 - ప్రభాతవార్త:*



జిల్లాలోని పినపాక నియోజకవర్గం మణుగూరులో మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు పూల రవీందర్ పర్యటించారు. బాంబే కాలనీ అంబేద్కర్ పార్కువద్ద బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పట్టణ అధ్యక్షుడు పట్టా బిక్షపతి మేనల్లుడు జాకబ్ రాజ్ దశదిన కర్మలకు హాజరై కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు. మణుగూరు టౌన్ కొత్తగా నియమితులై ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్‌ను కలిసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మందాడి సంజీవ్, బల్లెం సురేష్, పట్టా గురుమూర్తి, గుడివాడ రాము, నాగెల్లి మధుబాబు, కార్తీక్, పట్టా బిక్షపతి, దొడ్డా సురేష్, అజయ్‌లు పాల్గొన్నారు.

## సీఐ చొరవతో రోడ్లకు మరమ్మతులు

*పాల్వంచ, ఆగస్టు 2 - ప్రభాతవార్త:*

పాల్వంచ మున్సిపల్ కమిషనర్ స్వామి, సీఐ వినయ్‌కుమార్ ప్రత్యేక చొరవతో బంగారుజాల, గుడిపాడు గ్రామాల్లో కోతకు గురైన రోడ్ల మరమ్మతులు పూర్తి చేయించారు. దీంతో బంగారుజాల, గుడిపాడు గ్రామాల ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. గత వారం రోజులుగా కురిసిన భారీ వర్షాల కారణంగా ఆదివాసీ గ్రామాల ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారు. గత నెల 29వ తేదీన పర్యటించిన సీఐ రోడ్ల స్థితిగతులను పరిశీలించారు. వెంటనే మరమ్మతులు చేయిస్తానని కమిషనర్ హామీ ఇవ్వడంతో ఆ హామీ మేరకు బుధవారం పనులు చేయించారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత : ఏఈ సతీష్

*జూలూరుపాడు, ఆగస్టు 2 - ప్రభాతవార్త:*

మండలంలోని పాపకొల్లు, పడమటి నర్సాపురం సబ్ స్టేషన్ల పరిధిలో గురువారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ సోమలపల్లి సతీష్ తెలిపారు. 33 కేవీ లైన్ మరమ్మతులు చేయనున్నందున విద్యుత్ సరఫరాను నిలిపివేస్తామని, అసౌకర్యానికి రైతులు వినియోగదారులు సహకరించాలని కోరారు.

## కోనేరు చిన్ని పుట్టిన రోజు సందర్భంగా అన్నదానం

*కొత్తగూడెం, ఆగస్టు 2 - ప్రభాతవార్త:*



బీజేపీ జిల్లా అధ్యక్షుడు కోనేరు సత్యనారాయణ పుట్టినరోజు వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం పట్టణంలోని రైల్వే స్టేషన్ ఆవరణలో పేదలకు అన్నదానం నిర్వహించారు. బీజేపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# బిల్లుల చెల్లింపులో జాప్యం ఎందుకు

**- చంద్రుగొండ ఎంపీపీ పార్వతి**

*చంద్రుగొండ, ఆగస్టు 2 - ప్రభాతవార్త:*



ఎంపీడీవో సమావేశ మందిరంలో బుధవారం మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ పార్వతి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా శాఖల వారీగా సమీక్ష జరుగుతుండగా ఎంపీపీ పార్వతి మాట్లాడుతూ... పలు గ్రామాల్లో జరిగిన పైప్‌లైన్ల నిర్మాణ పనులకు సంబంధించిన బిల్లుల చెల్లింపుల్లో ఎందుకు జాప్యం జరుగుతుందని అన్నారు. ఏఈ సాయికృష్ణ మాట్లాడుతూ... మండలంలోని అన్ని గ్రామాల్లో జరిగిన పనులకు రూ.50 లక్షల వరకు బిల్లులు రావాల్సి ఉండగా వాటిలో రూ.30 లక్షలకు ఆన్‌లైన్ బిల్లులు చేసి పంపామన్నారు. ప్రభుత్వం నుంచి ఇంకా నిధులు రాలేదన్నారు. మంచినీటి బాండాగారాలు శుభ్రం చేయించాలని ఎంపీపీ ఆదేశించారు. జెడ్పీటీసీ వెంకటరెడ్డి మాట్లాడుతూ... చంద్రుగొండకు చెందిన పశువైద్యాధికారి రెండు మండలాలకు పనిచేయాల్సి వస్తుందని, చంద్రుగొండ ఆరోగ్య కేంద్రంలో రెండో వైద్యాధికారిని నియమించాలని అన్నారు. అన్ని పశువులకు బీమా చేయించాలని కోరారు. మద్దుకూరు, సీతాయిగూడెం, దామరచర్ల పంచాయతీలను ఎర్రగుంట పీహెచ్‌సీ పరిధి నుంచి తొలగించి చంద్రుగొండ పీహెచ్‌సీలో విలీనం చేయాలని చెప్పారు. చంద్రుగొండలోని లంకలవాగు వంతెన కుంగిపోయిందని, తాత్కాలిక మరమ్మతులు చేయించాలని ఎంపీపీ ఆర్అండ్‌బీ ఏఈ లఖన్ నాయక్‌ని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో రేవతి, జెడ్పీ కో ఆప్షన్ మెంబర్ రసూల్, ఎంపీవో వెంకయ్య, డీటీ ప్రసన్న, ఎంఈవో సత్యనారాయణ, ఏఈలు శ్రీనివాసరావు, నరసింహారావు, వసతిగృహ సంక్షేమాధికారులు లక్ష్మారావు, సరస్వతి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు శకుంతల, రాణి పాల్గొన్నారు.



## ప్రభుత్వాల విధివిధానాలపై గళమెత్తి పోరాటానికి సై

*కొత్తగూడెం టౌన్, ఆగస్టు 2 - ప్రభాతవార్త:*

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ధోరణి ప్రభుత్వాల అనుసరిస్తున్నటువంటి విధి విధానాలపై గళం ఎత్తి పోరాటానికి సై అనేది మహిళా కాంగ్రెస్ అని తోట దేవీ ప్రసన్న అన్నారు. గతంలో మహిళా కాంగ్రెస్ పేరుకు మాత్రమే ఉండేదని కానీ ఇప్పుడు జిల్లాలో మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు ఉత్సాహంగా పనిచేస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పిలుపు మేరకు మహిళా కాంగ్రెస్ స్పందిస్తూ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారని, కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల మొండి వైఖరి ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయడంలో ప్రశ్నించే గొంతుక మహిళ కాంగ్రెస్ అని అన్నారు.



# వర్షాల వల్ల బొగ్గు రవాణా కుంటుపడకుండా చూడాలి

- రోజుకు 1.90 లక్షల బొగ్గు ఉత్పత్తి, 1.95 లక్షల బొగ్గు రవాణా చేయాలి
- అవకాశం ఉన్న ఏరియాల్లో ఎక్కువ ఉత్పత్తి సాధించాలి
- అన్ని ఏరియాల జీఎంలతో సమీక్షించిన సింగరేణి సీఎండీ శ్రీధర్



కొత్తగూడెం, ఆగస్టు 2 – ప్రభాతవార్త: వర్షాల వల్ల బొగ్గు రవాణా కుంటుపడకుండా చూడాలని, రోజుకు 1.90 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, 1.95 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయాలని, అత్యవసర వినియోగం కోసం గ్రౌండ్ స్టాక్‌ను కొంత ఉంచుకోవాలని సింగరేణి సీఎండీ శ్రీధర్ అన్నారు. హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి ఆయన సంస్థ డైరెక్టర్లు, అడ్వైజర్లు, అన్ని ఏరియాల జీఎంలతో బుధవారం బొగ్గు ఉత్పత్తి, రవాణాపై ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. భారీ వర్షాల వల్ల బొగ్గు ఉత్పత్తి కుంటుపడకుండా ఏరియాల్లో తీసుకున్న జాగ్రత్తలను ఆయన సమీక్షించారు. ఓసీ గనుల్లో నిలిచిన నీటిని తోడి బయటకు పంపించడానికి ఇంకా అవసరమైతే మరిన్ని పంపులను ముందస్తుగానే ఏర్పాటు చేసుకోవాలని, వర్షం వెలిసిన కొద్ది గంటల్లోనే తిరిగి ఉతనపత్తి ప్రారంభించడానికి సంసిదనదమై ఉండాలని అన్నారు. ఏరియాల వారీగా అవసరమైన కొతనత యంత్రాలను తక్షణమే సమకూరానచలని, ఉత్పత్తికి సంబంధించిన అన్ని సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆయన డైరెక్టర్లకు సూచించారు. ఈ సమావేశంలో డైరెక్టర్లు సత్యనారాయణరావు, ఎన్‌వీకే శ్రీనివాస్, జి.వెంకటేశ్వర్‌రెడ్డి, అడ్వైజర్ మైనింగ్ డీఎన్ ప్రసాద్, అడ్వైజర్ ఫారెస్ట్రీ సురేంద్ర పాండే, ఈవీ జే.ఆల్విన్, ఎం.సురేష్, జీఎంలు జక్కం రమేష్, మల్లెల సుబ్బారావు, దేవేందర్, సూర్యనారాయణలు పాల్గొన్నారు.



## బందులు, రాస్తారోకోలు చేయడం చట్టరీత్యా నేరం

పాల్వంచ క్రైం, ఆగస్టు 2 – ప్రభాతవార్త: బందులు, రాస్తారోకోలు చేయడం చట్టరీత్యా నేరమని, అందుకు పాల్పడిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని పాల్వంచ సీఐ వినయ్‌కుమార్ హెచ్చరించారు. బుధవారం ఆయన మీడియాతో వట్లాడారు. గతంలో మాదిరిగా ఇటువంటి తరహా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడవద్దని, వివిధ రాజకీయ పార్టీల వారికి సూచించారు. గతంలో బందులు, రాస్తారోకోలో పాల్గొని కేసులు ఎదుర్కొంటున్న వారి వివరాలను సేకరిస్తున్నామని, ఇకముందు ఇదే తరహా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తున్నందుకు వారిపై రౌడీషీట్స్ ని కూడా ఓపెన్ చేయడానికి వెనుకాడబోమని హెచ్చరించారు. ప్రతీ వ్యక్తికి నిరసన వ్యక్తం చేసే స్వేచ్ఛ ఉందని, కానీ నిరసన వ్యక్తం చేసే క్రమంలో ప్రజలు అసౌకర్యానికి గురికాకుండా చూసుకోవాలని అన్నారు. పోలీసుల అనుమతి లేకుండా ర్యాలీలు నిర్వహించవద్దని, ప్రజలను అసౌకర్యానికి గురి చేసే ఎటువంటి కార్యకలాపాలకు రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్పడవద్దని అన్నారు.

## ఖమ్మం సురక్ష ఆస్పత్రి వైద్యుడికి షోకాజ్ నోటీసు

కొత్తగూడెం లీగల్, ఆగస్టు 2 – ప్రభాతవార్త: జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ సురక్ష ఆస్పత్రి డాక్టర్ జంపని రవితేజ (ఆర్థోపెడిక్ సర్జన్)ను కోర్టుక వ్యక్తిగతంగా హాజరుకావాలని నోటీసు జారీ చేశారు. కేసు వివరాలిలా ఉన్నాయి... ఏన్కూరు మండలం టీఎల్‌పేట గ్రామానికి చెందిన అలన లక్ష్మీ 2021 మార్చి 21న మోటారు వాహన ప్రమాదానికి గురై సురక్ష ఆస్పత్రిలో చికిత్స పొందిన తర్వాత కొత్తగూడెం జిల్లా కోర్టులో ప్రమాద బాధిత నష్టపరిహారం కోసం కేసు నమోదు చేశారు. అందులో సహజంగా డాక్టర్ల ఎవిడెన్స్ అవసరం ఉంటుంది. డాక్టర్ల సమయాన్ని వృధా చేయకుండా కోర్టు వారు అడ్వకేట్ కమీషనర్‌ను నియమిస్తారు. అడ్వకేట్ కమిషనర్ ఉప్పు అరుణ్ కోర్టు నుంచి కమిషనర్ వారెంట్ తీసుకెళ్లి ముందుగా డాక్టర్ ఆస్పత్రిలో అపాయింట్‌మెంట్ తీసుకొని ఆ అపాయింట్‌మెంట్ ఇచ్చిన టైం ప్రకారం కమిషనర్ పిటీషనర్ న్యాయవాది రెస్పాండెంట్స్ తరఫున రెస్పాండెట్స్ వారి తరఫున కమిషనర్‌తో పాటు ఫాలో అయి ఆస్పత్రికి వెళానతరు. ముందుగా సురక్ష ఆస్పత్రి మేనేజర్ సైదులు ద్వారా సదరు డాక్టరుకు విషయం తెలియపర్చారు. 12.20 గంటలకు అపాయింట్‌మెంట్ ఇచ్చారు. 12.20 గంటలకు డాక్టర్ మేనేజర్ సైదులును ఇందులో రాయలేని విధంగా బూతులు తిట్టాడని, తదుపరి మూడు గంటలకు ఇవ్వారని, మూడున్నరకు కొంత ఎవిడెన్స్ చెప్పాక నడన్‌గా వెళ్లిపోయాడని, అదే రోజు సాయంత్రం 6 గంటలకు తిరిగి ఆస్పత్రికి వచ్చి అరగంట తర్వాత ఎవిడెన్స్ ఇస్తానని కంప్లీట్ చేస్తానని చెప్పిసి చీఫ్ ఎగ్జామినేషన్ క్రాస్ ఎగ్జామినేషన్ కంప్లీట్ చేయకుండా ఎనిమిది గంటల 20 నిమిషాలకు చెప్పకుండా వెళ్లిపోయాడు. కోర్టు ఆర్డర్ ప్రకారం కోర్టు కమిషనర్ ఎవిడెన్స్ రికార్డు చేయకుండానే తొమ్మిది గంటల వరకు వెయిట్ చేసి తిరిగి వచ్చి కోర్టులో డాక్టర్ చర్యలను వివరిస్తూ రిపోర్టు ఫైల్ చేశాడు. కోర్టు అట్టి డాక్టర్‌ను స్వయంగా ఈ నెల 17వ తేదీన ఉదయం 10.30 గంటలకు హాజరుకావాలని డాక్టర్‌పై ఎందుకు చర్యలు కోకూడదని తెలపాలని షోకాజ్ నోటీసు పంపించారు.

## కొత్తగూడెంలో కూనంనేని విస్తృత పర్యటన





కొత్తగూడెం, ఆగస్టు 2 – ప్రభాతవార్త: అధికార యంత్రాంగానికి ముందుచూపులేకపోవడం వల్లే ప్రతీ ఏటా వర్షాకాలంలో ఏజెన్సీ గ్రామాల గిరిజనులు, గిరిజనేతరుల ప్రజలు ముంపు బారినపడి కష్టాలు పడుతున్నారని సీపీఐ రాష్ట్ర రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. వర్షాలకు దెబ్బతిని ప్రమాదకరంగా మారిన చుంచుపల్లి మండలంలోని పెనుబల్లి బ్రిడ్జిని పరిశీలించినఅనంతరం గ్రామంలో పర్యటించి ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాత కొత్తగూడెంలో ఎస్సీ కాలనీలో పర్యటించారు. ప్రతీ ఏటా ప్రజలు ముంపు బారిన పడుతున్నా వరదలతో వంతెనలు మునిగి బాహ్య ప్రపంచంతో గ్రామీణ ప్రజల సంబంధాలు తెగిపోయి ఇబ్బందులకు గురవుతున్నా ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలనే ఆలోచన లేకపోవడం అక్కడి ప్రజలు చేసుకున్న పాపమా అని ప్రశ్నించారు. పాల్వంచ చెక్‌డ్యాం నిర్మాణంలో చోటు చేసుకున్న అవినీతి మూలంగానే వరదలకు ధ్వంసమై రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆరోపించారు. పెనుబల్లి వంతెన శిథిలావస్థకు చేరినప్పటికీ పునర్నిర్మాణం కోసం ఎలాంటి చర్యలు చేపట్టకుండా అధికార యంత్రాంగం, ప్రభుత్వం గ్రామ ప్రజలు పక్షం రోజులు గ్రామానికే పరిమితం కావాల్సి వచ్చిందని, ఇది రాష్ట్ర ప్రభుత్వం, అధికార యంత్రాంగం పెనుబల్లి గ్రామ ప్రజలను పరోక్షంగా వెలివేయడమేనన్నారు. తక్షణమే బ్రిడ్జి నిర్మాణానికి నిధులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాబీర్‌పాషా, వై.శ్రీనివాస్‌రెడ్డి, సలిగంటి శ్రీనివాస్, వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, భాగం మహేశ్వరరావు, సర్పంచ్ రెడ్డి శ్రీను, కిలారు ప్రసాద్, కూసపాటి శ్రీనివాస్, పుట్టి భాగ్యలక్ష్మీ, విజయలక్ష్మీ, రామలక్ష్మీ, ధనలక్ష్మీ, మందాకిని, నాగరాజు, నాగయ్య, మల్లేష్, భాస్కర్, గోపమ్మ, వరలక్ష్మీ, జ్యోతి పాల్గొన్నారు.

## ఆపద సమయంలో 108కు డయల్ చేయండి

- అంబులెన్స్‌లో ప్రారంభించిన ఎమ్మెల్యే రాములు నాయక్

జూలూరుపాడు, ఆగస్టు 2 – ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద బుధవారం వైరా ఎమ్మెల్యే లావుడ్యారాములు నాయక్ 108 వాహనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలకు అత్యవసర సేవల వినియోగానికి ఉపయోగపడేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ 108, అమ్మ ఒడికి సంబంధించిన 466 వాహనాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. మండలంలోని ప్రజలు ఆపద సమయంలో 108 వాహనానికి ఫోన్ చేసి వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాకేష్, డాక్టర్ వెంకటేశ్వర్లు, డెంటిస్టు ప్రదీప్తి, యునాని డాక్టర్ రాజేందర్, ఆయుర్వేదిక్ డాక్టర్ శ్రీదేవి, సీహెచ్‌వో వెంకటేశ్వర్లు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## హోంగార్డుల సమస్యలపై ఎస్పీకి వినతి



కొత్తగూడెం క్రైం, ఆగస్టు 2 – ప్రభాతవార్త: హోంగార్డు ఆఫీసర్ల సమస్యలపై జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్‌ను మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందించారు. హోంగార్డులను పర్మినెంట్ చేయడం, కారుణ్య నియామకాల గురించి, రిటైర్డ్ అయిన వారికి ప్రభుత్వం ద్వారా ఆర్థిక సాయం అందజేసే విధంగా చూడాలని వారు కోరారు. ఉన్నతాధికారులకు ఈ సమస్యలను వివరించి పరిష్కారానికి కృషి చేస్తానని ఎస్పీ అన్నారు. ఈ కార్యక్రమంలో హోంగార్డు ఆఫీసర్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు సత్యనారాయణ, వీరయ్య, ఎన్‌వీ రావు, వంశీ, శామ్యూల్, శ్రీనివాసరావు, ప్రవీణ్, సైదులు, భాస్కర్‌లు పాల్గొన్నారు.

## జిల్లా జడ్జిని కలిసిన ఎస్పీ



కొత్తగూడెం లీగల్, ఆగస్టు 2 – ప్రభాతవార్త: జిల్లా జడ్జిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన పాటిల్ వసంత్‌ను జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛంతో పాటు పండ్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ ఉన్నారు.

# పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రక్రియపై చర్యలు

### రాజకీయ పార్టీల ప్రతినిధులతో అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్

ఖమ్మం, ఆగస్టు 2, ప్రభాతవార్త :
పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రక్రియపై చర్యలు చేపడుతున్నట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. బుధవారం అదనపు కలెక్టర్, వైరా తహాశీల్దార్ కార్యాలయంలో పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్‌పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... ఓటర్లకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రక్రియ చేపడుతున్నట్లు తెలిపారు. వైరా నియోజకవర్గంలో 252పోలింగ్ కేంద్రాలు



ఉన్నాయని, వీటిలో 7కేంద్రాల స్థల మార్పుకు ప్రతిపాధనలు ఉన్నాయన్నారు. పోలింగ్ కేంద్రాల విషయమై సమస్యలు ఉంటే వింటనే దృష్టికి తేవాలన్నారు. ఈ సమావేశంలో వైరా ఉప తహాశీల్దార్ రాము, అదికారులు, రాజకీయ పార్టీల ప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు.




## ఎస్‌బిఐటీలో జావా ఫౌండేషన్ శిక్షణ

ఖమ్మం విద్యా విభాగం, ఆగస్టు 1, ప్రభాతవార్త :
ఖమ్మం నగరంలోని ఎస్‌బిఐటి ఇంజనీరింగ్ కళాశాలలో టాస్క్ వారి సౌజన్యంతో ఒరాకిల్ అకాడమి 9రోజుల జావా ఫౌండేషన్ సర్టిఫికెట్ ప్రోగ్రాం ప్రారంభం అయిందని కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. 195మంది సీఎస్సీ ద్వితీయ సంవత్సరానికి చెందిన విద్యార్థులు ఈ కార్యక్రమంలో హాజరైయ్యారని తెలిపారు. ఇందులో భాగంగా ఆబ్జెక్ట్ ఓరియంటెడ్ కాన్సెప్ట్, ఎక్స్‌ప్షన్ హాండ్లింగ్, ఇంటర్ఫేసెస్ మొదలైన వాటిపై ప్రోగ్రామింగ్ నైపుణ్యాలపై శిక్షణ పొందుచున్నారని తెలిపారు. అనంతరం కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా॥ జి దాత్రి మాట్లాడుతూ.... విద్యార్థులు క్యాంపస్ ప్లేస్మెంట్లలో విజయం సాధించడం కోసం అవసరమైన అన్ని అవకాశాలను అన్వేషించి వారికి ఉపయోగపడేలా టెక్నాలజీ డెవలప్ చేసిన కంపెనీల ద్వారానే విద్యార్థులకు శిక్షణ అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డా॥ రాజ్‌కుమార్, వైస్ ప్రిన్సిపల్ గంధం శ్రీనివాసరావు, ఎకడమిక్ డైరెక్టర్స్ డా॥ ఏవీవీ శివప్రసాద్, జి ప్రవీణ్‌కుమార్ డా॥ జి సుభాష్‌చందర్, డా" రవీంద్రబాబు, టీపీవోలు ఎన్ సవిత, ఎ మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.



## ఆర్లగూడెం విద్యార్థులకు ఆరోగ్యంపై అవగాహన

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :
దుమ్ముగూడెం పీహెచ్‌సీ వైద్యాధికారి డా.పుల్లా రెడ్డి ఆధ్వర్యంలో ఆర్లగూడెం ఆశ్రమ పాఠశాలలో బుధవారం వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆరోగ్యంపై పీహెచ్‌సీ వైద్యాధికారి డా.పుల్లారెడ్డి అవగాహన కల్పించారు. కండ్ల కలకల గురించి మాట్లాడుతూ.. తీసుకో వాల్సిన జాగ్రత్తలు, కండ్ల కలకలపై భయ పడాల్సి న అవసరం లేదని, కండ్ల కలకలు వచ్చిన వాళ్ళు ప్రాథమిక ఆరోగ్యం కేంద్రంలో మందులు అందు బాటులో ఉన్నాయని, కండ్లకు సంబం ధించిన డ్రాప్స్ పీహెచ్‌సీలో తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రతపై, సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్ర మంలో సూపర్‌వైజర్ సాగర్, హెచ్.వీ. శ్యామలత, ఏఎన్ఎంలు నర్సమ్మ, గంగమ్మ, ఆశా కార్యకర్తలు వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

### -రేగుబల్లి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్యశిబిరాలు

మండల పరిధిలోని నర్సాపురం పీహెచ్‌సీ వైద్యాధికారి డా.సుభాష్ ఆధ్వర్యంలో బుధవారం వైద్యశిబిరాలు నిర్వహించారు. ఇటీవల డెంగ్యూ జ్వరం వచ్చినా నర్సాపురం డబ్ల్యూ.ఎల్.రేగుబల్లి గ్రామాలలో ఫ్రైడేంతం స్పేస్ స్ప్రేను సబ్ యూనిట్ మలేరియా ఆఫీసర్ ఆధ్వర్యంలో పిచికారి చేయిం చారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ యాంటీ లార్వా సర్వేను నిర్వహించారు. పాజిటివ్ ఉన్నటువంటి కంటైనర్లను పాడబోయించారు. దోమల వల్ల వచ్చే వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వైద్యశిబిరంలో చికిత్సలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చే శారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి హనుమంతు, మలేరియా టెక్నికల్ సూపర్‌వైజర్ రామకృష్ణ పాల్గొన్నారు.

## ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:
ఖమ్మం పట్టణ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం స్థానిక టీఎన్‌జీవోస్ భవన్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఖమ్మం పట్టణ మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, తెలంగాణ రాష్ట్ర ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్.కే.హుస్సేన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు నాగరాజు, దేవర పాల్గొన్నారు. అతిథులుగా ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెల నాగేశ్వరరావు, జిల్లా కోశాధికారి ఆర్కె, రాష్ట్ర నాయకులు వేముల నర్సింహారావు, కన్నెగుండ్ల అశోక్, మారగాని వెంకట్, వివిధ మండలాల నాయకులు పాల్గొనారు. ఈ సందర్భంగా



ఖమ్మం పట్టణ నూతన కమిటీ అధ్యక్షులు కమతం రఘు, కార్యదర్శి ఎస్.కె.ఖాజాబాబా, కోశాధికారి నీరుడు తిరుపతిరావు, వారి కార్యవర్గంతో ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా బచ్చు విజయ్‌కుమార్, పునుకొల్లు నీరజలు మాట్లాడుతూ.. ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ కి ఎల్లవేళలా తమ సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సుమారు 600 మంది ఫోటోగ్రాఫర్లు పాల్గొని విజయవంతం చేశారు.

## సర్వజ్ఞలో మాన్సూన్ డే

ఖమ్మం విద్యా విభాగం ఆగస్టు 2, ప్రభాతవార్త :




స్థానిక వీడియోస్ కాలనీలో సర్వజ్ఞ పాఠశాలలో మాన్సూన్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ కె నీలిమ మాట్లాడుతూ..... ఈ మాన్సూన్‌డేనే రెయిన్ డే అంటరాని ప్రాణికోటికి జీవాధారం నీరు అని, నిరు మనకు వర్షాల మూలంగా పొందుతాము. కనుక వర్షపు నీటి యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేయటం కోసం ఈ మాన్సూన్‌డేను నిర్వహించామన్నారు. వర్షం కురుస్తుంటే చిన్న పిల్లల దగ్గర నుండి పెద్దవారి వరకు అందరూ ఆనందిస్తుంటారని, పశువులు, పక్షులు వర్షంతో పులకరిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉపద్యేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఐఐటీ సీటు సాధించిన కొర్సా లక్ష్మికి ఆర్థిక సహాయం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :
దుమ్ముగూడెం మండలం కాటాయిగూడెం గ్రామానికి చెందిన నిరుపేద ఆదివాసీ కుటుంబానికి చెందిన కొర్సా లక్ష్మి అనే విద్యార్థిని ఇటీవల పాట్నాలోని ఐఐటీ సీటును పొందింది. నిరుపేద కుటుంబం అవ్వడంతో ఆమె ఐఐటీ విద్యను అభ్యసించేందుకు దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహాయాన్ని అందించారు. కాటాయిగూడెం గ్రామానికి చెందిన సోడి లక్ష్మయ్య, లచ్చమ్మ కుటుంబసభ్యులు, పోడు వెంకటేశ్వరరావు, రమాదేవి, శీలం వీరాస్వామి, సునీత, గాజుల నాగరాజు, నీలిమ, కుంజా రామారావు, సుజాత, కొర్సా అరుణ, రమేష్, నాగమణి, దంపతులు కలిసి రూ.20వేల ఆర్థిక సహాయాన్ని కొర్సా లక్ష్మికు అందించారు. వారితో పాటు నర్సాపురం పీహెచ్‌సీలో స్టాఫ్ నర్స్‌గా పనిచేస్తున్న మాధవి రూ.5వేలు,



కొర్సా సమ్మయ్య రూ.2వేలు ఆ విద్యార్థినికి అందించారు. దీనితో పాటుగా ఐటీసీ హెచ్.ఆర్.మేనేజర్, యాజమాన్యం, ఆ విద్యార్థినికి తోడుగా చదువు పూర్తి అయ్యే వరకు బాధ్యత తీసుకుంటామని ముందుకు వచ్చారు. ఎంతో కష్టపడి విద్యను అభ్యసించి ఐఐటీ సాధించిన కొర్సా లక్ష్మిని పలువురు అభినందించారు. భవిష్యత్తులో ఉన్న శిఖరాలు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.

## ప్రజానాయకుడు సోయం వీరస్వామి

### - వర్ధంతి సభలో నాయకులు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :




దుమ్ముగూడెం మం డలం మారాయిగూడెం గ్రామపంచాయతీ భీ మవరం గ్రామంలో సీపీయం పార్టీ సీనియర్ నాయకుడు సోయం వీరస్వామి ప్రథమ వర్ధంతి సభ బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోయం వీరస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సీపీయం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ .. మారాయిగూడెం గ్రామపంచాయతీకు ఉపసర్పంచ్‌గా పనిచేసిన సోయం వీరాస్వామి గత సంవత్సరం అనారోగ్య కారణాలతో చనిపోవడం సీపీయం పార్టీకి తీరని లోటని మారాయిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న గ్రామాల అభివృద్ధికి వీరస్వామి ఎనలేని సేవలు చేశారని ఆయన గుర్తుచేశారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు యలమంచి రవికుమార్, కారం పుల్లయ్య, యలమంచి వంశీకృష్ణ, మర్మం చంద్రయ్య, సర్పంచ్ టి.తిరుపతిరావు, సోయం నాగమని, సోయం జోగారావు, సరియం ప్రసాద్, పెనుబల్లి ప్రసాద్, పాల్గొన్నారు.

## అసైన్డ్ భూములకు హక్కు పత్రాలు ఇప్పించాలి

### -ప్రభుత్వ విప్ రేగాను కలిసిన దుమ్ముగూడెం బీఆర్ఎస్ పార్టీ నాయకులు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :
దుమ్ముగూడెం మండలంలో గిరిజన రైతుల ఆధీనంలో ఉన్న అసైన్డ్ భూములకు పట్టాదారు హక్కుపత్రాలు ఇప్పించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్ళాలని దుమ్ముగూడెం బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రభుత్వ విప్ రేగా కాంతారావుకు విజ్ఞప్తి చేశారు బుధవారం పినపాకలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విప్ రేగా కాంతారావును దుమ్ముగూడెం ఎంపీపీ



రేసులక్ష్మి, బీఆర్ఎస్ పార్టీ కార్యదర్శి కణితి రాముడు, ఎం.డీ.జానిపాషా, పలువురు ప్రజాప్రతినిధులు కలిశారు. ఈ సందర్భంగా రేగాతో వారు మాట్లాడుతూ .. పట్టాలు రాని పోడు సాగుదారులకు పట్టాలు ఇప్పించాలని, అసైన్డ్ భూములకు కూడా రైతులకు పట్టాలు వచ్చేలా చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు ఇర్ప చంటి, మట్టా వెంకటేశ్వరరావు, సోడి జ్యోతి, సుమిత్ర, ఎంపీటీసీలు తెల్లం భీమరాజు, దామెర్ల శ్రీనివాసరావు, కొత్త మల్లేశ్వరరావు, తదితర నాయకులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ విప్ రేగాకు సన్మానం

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 2 :*

ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావును మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల పెరిక సంఘం నాయకులు కలిశారు. ఇటీవల మణుగూరు పెరిక సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం రూ.50లక్షల నిధులు ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వ విప్ రేగాను పూల గుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు, పినపాక, కరకగూడెం మండలాల పెరిక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 2 :*



ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం మండలంలోని విప్పల సింగారం గ్రామానికి చెందిన పి.జ్యోతి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.14వేలు విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల పార్టీ అధ్యక్షులు ముత్యం బాబు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ రేగాను కలిసిన సీఐ, ఎస్సైలు

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 2 :*



ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావును మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం మణుగూరు సీఐగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన పి.బాలాజీ వరప్రసాద్, బూర్గంపాడు ఎస్సై లు ఇ.రాజ్‌కుమార్, నాగభిక్షంలు మర్యాదపూర్వకంగా కలిసి పూలగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హోంగార్డుల సమస్యలు పరిష్కరించాలి

**-ప్రభుత్వ విప్ రేగాకు వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 2 :*



ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావును మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం హోంగార్డులు కలిసి తమ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో హోంగార్డులు కళ్యాణ్, సురేష్, శంకర్, స్వరూపారాణి తదితరులు పాల్గొన్నారు.

## రామానుజవరంలో హెల్త్ క్యాంపు

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 2 :*



మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని రామానుజవరం గ్రామంలో హెల్త్ క్యాంపు నిర్వహించారు. ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ శివకుమార్ సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది రాంప్రసాద్, శ్రావణి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెర కులస్థులను ఎస్టీ జాబితాలో చేర్చాలి

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 2 :*



ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావును మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ వడ్డెర సంఘం ఆధ్వర్యంలో బుధవారం మణుగూరు వడ్డెర సంఘం నాయకులు కలిసి వడ్డెర కులాన్ని ఎస్టీ జాబితాలో చేర్చేందుకు అంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, వడ్డెర సంఘం నాయకులు ముద్దంగుల కృష్ణ, కుంట లక్ష్మణ్, వేముల లక్ష్మయ్య, రామారావు, రామకోటి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించాలి

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 2 :*



అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించాలని, అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్(ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో బుధవారం ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావుకు వినతి పత్రం అందజేశారు. అరుణ, మల్లిఖార్జున్, నర్సింహారావు, రమేష్, అరుణ, రాజేశ్వరీ, సరోజనీ, హంసవేణి, సాహితి, మంగతాయారు, పుల్లమ్మ, కళావతి, పద్మ, సుశీల, రమణ, శైలజా, దీప్తి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 2 :*

మణుగూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం బండారుగూడెం-5 అంగన్‌వాడీ కేంద్రంలోని విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. డాక్టర్ అనీష, క్లబ్ అధ్యక్షులు పూర్ణచందర్‌రావు, మీరా హుస్సేన్, ముత్తంశెట్టి నాగేశ్వరరావు, ఏఎన్ఎం నాగజ్యోతి, అంగన్‌వాడీ టీచర్ కుమారి, జ్యోతి, భూలక్ష్మీ, కళావతి, హైమా, వెంకటేశ్వరీ, శైలజా, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.



## ఆదివాసీ గ్రామంలో వైద్య శిబిరం

*కరకగూడెం,ప్రభాతవార్త:*



మండల పరిధిలోని మారుమూల ప్రాంతాల్లో గల ఆదివాసీ గ్రామం మద్రిమెదలో కరకగూడెం ప్రభుత్వ వైద్యశాల బృందం ఆధ్వర్యంలో గురువారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు.స్థానిక పిహెచ్‌సీ వైద్యులు కారం మధు 50 మందిగ్రామస్తులకు వైద్య పరీక్షలు,అనారోగ్యంతో ఉన్నవారికి రక్త పూతలను సేకరించి సాధారణ జ్వరంగా గుర్తించారు.బాధిలకు మందులు అందజేశారు..కాలానుగుణ వ్యాధుల గురించి,వాటి బారిన పడకుండా తగు జాగ్రతలు తీసుకోవాలని సూచించారు.శిబిరంలో రేగాళ్ల సర్పంచ్ వసంతరావు,కార్యదర్శి శ్రీకాంత్,సబ్ డివిజన్ అధికారి లింగ్యానాయక్,మలేరియా సూపర్‌వైజర్ అరుణ్‌బాబు,ఏఎన్ఎంలు,ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు శిక్షణ

*కరకగూడెం,ప్రభాతవార్త:*



మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు కరకగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎఫ్ఎన్ ట్రెనింగ్‌లో భాగంగా మండలస్థాయి శిక్షణ కార్యక్రమం తెలుగు, ఇంగ్లీష్, మ్యాథ్స్ సబ్జెక్ట్ సంబంధించిన వాటిపై 6 రోజుల శిక్షణ కార్యక్రమాన్ని మండల నోడల్ అధికారి జి మంజుల అధ్యక్షతన కార్యక్రమం ప్రారంభించారు. శిక్షణ ఈ నెల 2వ తేదీ నుంచి 8వ తేదీ వరకు కొనసాగుతుందని మొదటి రోజు శిక్షణ కార్యక్రమం రిసోర్స్ పర్సన్స్ మోహన్‌రావు, నారాయణ ఆధ్వర్యంలో తెలుగు సబ్జెక్ట్ నిర్వహించినట్లు నోడల్ అధికారి మంజుల తెలిపారు.

## ముమ్మరంగా వానాకాలం వరినాట్లు

*అశ్వాపురం,ఆగస్టు02,ప్రభాతవార్త.*



మండలంలో వానాకాలం వరినాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఇటీవల తుఫాన్ ప్రభావంతో కురిసిన వర్షాలకు చెరువులు, కుంటలు నిండటంతో వరినాట్లు జోరందుకున్నాయి. మండలంలో అతిపెద్ద సాగునీటివనరైన తుమ్మలచెరువుకింద మూడు ప్రధాన కాలువల ద్వారా సాగునీరు విడుదల చేయడంతో అన్నదాతలు వ్యవసాయసాగులో నిమగ్నమైనారు.నెలకుపైగా ముమ్మరంగా కొనసాగనున్న వరినాట్లకు స్థానిక కూలీలకే కాక,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరు జిల్లా బాపట్ల మండలం నుండి వచ్చిన వందలమంది కూలీలకు ఉపాధి లభించనుంది.

# వర్షాలతో బొగ్గు రవాణా కుంటు పడకుండా చూడాలి

*- రోజుకు 1.90 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాలి- 1.95 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయాలి*
*- అవకాశం ఉన్న ఏరియాల్లో ఎక్కువ ఉత్పత్తి చేయాలి- రోజుకు 14 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించాలి*

**- సింగరేణి సీఎండి శ్రీధర్**



*ఇల్లెందు, ప్రభాతవార్త :* వర్షాల వల్ల బొగ్గు ఉత్పత్తి నిలిచిపోకుండా తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, తెలంగాణ, ఇతర రాష్ట్రాలలో గల థర్మల్ విద్యుత్తు కేంద్రాలకు బొగ్గు సరఫరాలో ఎటువంటి ఆటంకం లేకుండా ఏరియాల వారిగా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సింగరేణి ఛైర్మన్, ఎండి ఎన్.శ్రీధర్ ఆదేశించారు. సింగరేణి భవన్ నుంచి ఆయన డైరెక్టర్లు, అడ్వైజర్లు, అన్ని ఏరియాల జనలర్ మేనేజర్లతో బుధవారం బొగ్గు ఉత్పత్తి, రవాణాపై ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. భారీ వర్షాల వల్ల బొగ్గు ఉత్పత్తి కుంటుపడకుండా ఏరియాల్లో తీసుకున్న జాగ్రత్తలను ఆయన సమీక్షించారు. ఓపెన్ కాస్ట్ గనుల్లో నిలిచిన నీటిని తొలగించి ఇంకా అవసరమైతే మరిన్ని పంపులను ముందస్తుగానే ఏర్పాటు చేసుకోవాలని, వర్షం వెలిసిన కొద్ది గంటల్లోనే తిరిగి ఉత్పత్తి ప్రారంభించడానికి సంసిద్ధమై ఉండాలని సూచించారు. ఆగస్టు నెలలో రోజుకు కనీసం 1.90 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, 1.95 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయాలని, రోజుకు కనీసం 14 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించాలని, అందుకు ప్రణాళికా బద్ధంగా తగు చర్యలు చేపట్టలని ఏరియాల జీఎంలను ఆదేశించారు. ఏరియాల వారీగా అవసరమై ఉన్న కొత్త యంత్రాలను తక్షణమే సమకూర్చాలని, ఉత్పత్తికి సంబంధించిన అన్ని సమస్యలని తక్షణమే పరిష్కరించాలని డైరెక్టర్లకు సూచించారు. అన్ని ఏరియాల్లోని ఓపెన్ కాస్ట్ గనులను సంబంధించి ఓవర్ బర్డెన్ తొలగింపు కాంట్రాక్టర్లను ఇప్పటికే ఖరారు చేసి ఉంచామని, ఆయా కాంట్రాక్టర్లతో నిర్ధేశిత లక్ష్యాలు మేర ఓవర్ బర్డెన్ తొలగింపుకు ఏరియాల జీఎంలు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ఓవర్ బర్డెన్ లక్ష్యాల సాధనలో విఫలమవుతున్న వారిపై తగు చర్యలు తీసుకోవాలని కూడా సీఎండి ఆదేశించారు. అడ్రియాల లాంగ్ వాల్ భూగర్భగనిలో తరచూ సమస్యలు ఉత్పన్నమవుతున్న నేపథ్యంలో శాశ్వత పరిష్కారం దిశగా పటిష్టమైన కార్యచరణ రూపొందించాలని ఆయన ఆదేశించారు. వర్షాలు తగ్గు ముఖం పట్టిన వెంటనే నిర్ధేశిత రోజువారి బొగ్గు ఉత్పత్తి, బొగ్గు రవాణా లక్ష్యాలు సాధించాలని, ఈ ఆర్థిక సంవత్సరం చివరి కల్లా కనీసం 720 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని దాటాలని పిలుపునిచ్చారు. కొత్త గనులను కూడా సకాలంలో ప్రారంభించేందుకు ప్రత్యేక చొరవ చూపాలని ఆయన ఏరియా జీఎంలను కోరారు. ఈ సమావేశంలో సింగరేణి డైరెక్టర్లు సత్యనారాయణరావు, ఎన్‌వికె శ్రీనివాస్, జి.వెంకటేశ్వరరెడ్డి, అడ్వైజరీ మైనింగ్ డీఎన్ ప్రసాద్, అడ్వైజరీ ఫారెస్ట్రీ సురేంద్రపాండే,న ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ జె.ఆల్విన్, జనరల్ మేనేజర్ కోఆర్డినేషన్ ఎం.సురేష్, కార్పోరేట్ జీఎంలు జక్కం రమేష్, మల్లెల సుబ్బారావు, దేవందర్, ఎల్వీ సూర్యనారాయణ, కొత్తగూడెం కార్పోరేట్ ఉన్నతాధికారులు, అన్ని ఏరియాల జీఎంలు పాల్గొన్నారు.

# సాగుచేసుకుంటున్న గిరిజన రైతులందరికి పట్టాలు అందించాలి



*గార్ల, ఆగష్టు2 ప్రభాతవార్త:* మండల పరిధిపుల్లూరు రెవిన్యూ పరిధి చిన్నబంజరా తండా, కట్టుకుం ట తండాకు చెందిన గిరిజన రైతులు ఎన్నోయేండ్ల తరబడి సాగు చేసుకుంటున్నా పట్టాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తుండటం సరికా దని వెంటనే అర్హులందరికి పట్టాలు ఇవ్వాలని న్యూడెమక్రసి మండల కార్యదర్శి జి.సక్రు డిమాండ్ చేశారు. గిరిజన సాగుదారులకు పట్టాలు ఇవ్వాలని మండల కేంద్రంలో పార్టి ఆద్వర్యంలో ప్రదర్శన ర్యాలీ నిర్వ హించి తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందించారు. పుల్లూరు రెవిన్యూ పరిధిలో సుమారు12వందల ఎకరాలు సాగుచేసుకుంటుండగా 11వందల ఎకరాలకు పైగా పట్టాలు ఇచ్చారని, 95ఎకరాలకు పట్టాలు ఇవ్వకుండా కార్యాలయం చుట్టు తిరుగుతు పరిగాడ్పులు కాచినా పట్టాలు ఇవ్వక ఇబ్బందుల పాలుచేస్తున్నారన్నారు. పట్టాలు పంపిణిలో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. అర్హులందరికి సాగుహక్కుపటాటలు ఇవ్వాలని లేనియెడలా జరిగిన అక్రమాలపై దశలవారిగా ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఏఐకెఎంఎస్ మండల అద్యక్ష, కార్యదర్శి సూత్రపు మనోహర్, మట్టపల్లి వీరభద్రం, వాంకుడోత్ సక్రు, చిరుమర్తి సర్వయ్య, రైతులు పంచిరామ్, తరుణ్, మోతిలాల్, వీరు, రమేష్, సక్రు, బాలు, సంతులాల్, తదితరులున్నారు.

# ప్రాథమిక విద్య బలోపేతానికి కృషి చేయాలి



*గార్ల, ఆగష్టు2 ప్రభాతవార్త:* తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రభుత్వ బడుల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేస్తుందని ప్రాథమిక విద్యను బలోపేతం చేయుటకు ఉపాద్యాయులు విధిగా కృషి చేయాలని మండల విద్యాధికారి పూల్‌చంద్ అన్నారు. బుధవారం ముల్కనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కోర్స్ డైరక్టర్, అసిస్టెంట్ డైరక్టర్ ఆర్ వెంకట్రావ్ ఎంఎన్‌ఓ, ఎన్. సీతారామిరెడ్డి సిఎన్‌ఓ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన తొలిమెట్టు శిక్షణ శజబజరాన్ని ఆయన సందర్శించి పలు సూచనలు, సలహాలు చేశారు. ఉపాద్యాయులకు ఎస్‌సిఇ ఆర్‌టి రూపొందించిన పాఠ్యప్రణాళికలతో అభ్యాసదీపికలను విద్యార్థులకు సమర్థవంతంగా బోధించుటకు ఈశిక్షణ శిభిరం ఎంతగానో తొడ్పడు తుందన్నారు. పాఠ్యప్రణాళికలతో కృత్యాధార బోధన చేయుట ద్వారా ప్రాథమిక విద్య బలోపేతానికి ఎంతగానో దోహదపడుతుందని, శిక్షణ శిబి .రాన్ని ఉపాద్యాయులు సద్వినియోగం చేసుకొని ప్రాథమిక విద్య బలో పేతం కోసం విధిగా కృషి చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఉపాద్యాయులు, తదితరులున్నారు.




## మరింత సులభంగా పెన్షన్ సెలిల్మెంట్ : జీఎం



*ఇల్లెందు, ప్రభాతవార్త :* సింగరేణి ఇల్లెందు ఏరియాలోని వివిధ గనులు, విభాగాలలో పనిచేసే ఉద్యోగ విరమణ చేసిన మాజీ ఉద్యోగులకు సీఎంపీఎఫ్ రీజినల్ కమీషనర్ కొత్తగూడెం వారి పెన్షన్ దారుని డిపెండెంట్ (భార్య లేక భర్త) యొక్క పెన్ష సెటిల్మెంట్ సులభతరం చేసేందుకు సిద్దంగా ఉన్నారని ఇల్లెందు ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ తెలిపారు. బుధవారం జీఎం కార్యాలయంలో ఆయన మాట్లా డుతూ క్రింద తెలిపిన పత్రాలను సంబంధిత గని, విభాగాలలో సమర్పించాలని తెలిపారు. భార్య,భర్తల ఆధార్‌కార్డు జిరాక్స్, పెన్షన్ దారు ని యొక్క పెన్షన్ జాయింట్ ఖాతా పుస్తకం కాఫీ, జాయింట్ ఫోటోలు మూడు, గని, విభాగాదిపతి ద్వారా ధ్రవీకరించినవి, పైన తెలిపిన పెన్షన్ దారుని యొక్క డిపెండెంట్ భార్య, భర్త యొక్క పెన్షన్ సెటిల్మెంట్ సులభతరం చేయుటకు మాత్రమేనని ఏరియా జీఎం తెలిపారు.

## కోయగూడెం ఓసీ ఏఐటీయూసీ పిట్ కార్యదర్శిగా కొంగర

*ఇల్లెందు, ప్రభాతవార్త :* సింగరేణి ఇల్లెందు ఏరియా కోయగూడెం ఓపెన్ కాస్ట్‌లో ఏఐటీయూసీ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. పిట్ కార్యదర్శిగా కొంగర వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శులుగా షేక్ సర్వర్, బానోత్ బాలాజిలను ఎంపిక చేశారు. ఇల్లెందు ఏరియా డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె.సారయ్య నూతన కౌన్సిల్ మహాసభకు హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ అనుక్షణం కార్మికుల కోసం సంక్షేమం కోసం పాటుపడే ఏఐటీయూసీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. మహాసభలో కోయగూడెం ఓసీపి నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని తెలిపారు. కార్మిక వర్గ పోరాటాలను మరింత ముందుకు తీసుకుపోవడానికి కృషి చేయాలనాన్నరు. వీరి ఎన్నిక పట్ల ఏఐటీయూసీ డివిజన్ కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్, అధ్యక్షులు జంగంపల్లి మోజెస్, టీజేఎస్ రాష్ట్ర సమితి సభ్యులు గుగులోత్ కృష్ణ, షబ్బీర్, ఖాదర్, అశోక్, అయ్యోరి శ్రీనివాస్, అన్వర్ హుస్సేన్, వెంగళ రవి, బండి సీతారాములు, ఇబ్రహీం, కనకరాజు, కల్యాణ్, సామల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## గుడి నిర్మాణాన్ని అడ్డుకుంటున్నారు



*ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :* ఇల్లెందు రెండో వార్డులో ఎన్నో సంవత్సరాల చరిత్ర గల పోచమ్మ గుడి నిర్మాణానికి బొబ్బిలి కుటుంబ సభ్యులు అడ్డుకుంటున్నారని రెండో వార్డు కౌన్సిలర్ కటకం పద్మావతి ఆరోపించారు. బుధవారం పోచమ్మ గుడి ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ పోచమ్మ గుడిని ఇల్లెందులపాడు ప్రజల పొలిమెరగా భావిస్తారని అలాంటి శక్తి వంతమైన అమ్మవారి గుడి నిర్మాణానికి బొబ్బిలి కుటుంబ సభ్యులు అడ్డుకోవడం అన్యాయమన్నారు. వందేళ్ల క్రితం పోచమ్మ గుడిని ఎరుక వీరయ్య ఏరియా ప్రజలకు మంచి జరగాలని ఉద్దేశ్యంతో పోచమ్మ చిన్న రాయిగా అవతతారముంటే వీరయ్య, రాజయ్య, అనే ఇద్దరు పెద్ద మనుషులు గుడి నిర్మించారని వివరించారు. ఈ గుడి మ వంశానికే చెందిద్దు అంటూ బొబ్బిలి కుటుంబ సభ్యులు గుడి నిర్మాణానికి అడ్డుకోవడం ఘర్షణకు దిగడం ఆశ్చర్యానికి గురి చేసిందన్నారు. గత ఏడాది కూడా ఘర్షణకు దిగి చిలికి చిలికి గాలి వానగా మారడంతో అధికారుల సమక్షంలో పంచాయతీ చేసిన ఫలితం లేకుండా పోయిందన్నా రు. ఖచ్చితంగా ఈ సారి ఎంత మంది అడ్డుకున్న గుడి నిర్మాణం చేపడతామన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



*దమ్మపేట, ప్రభాతవార్త:*
గృహ సముదాయాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ దివాకర్ ప్రజలకు సూచించారు. బుధవారం పిహెచ్‌సి పరిధిలోని పాకలగూడెంలో మెడికల్ క్యాంప్ నిర్వహించి పలువురికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. గృహ సందర్శన చేసి ప్రజలకు ఆరోగ్య అవగాహన కల్పించారు. ఇంటి పరిసరాల్లో మురికి నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, దోమల నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోటేశ్వరి, సత్యనారాయణ, బషీరుద్దీన్, సాగర్, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి



*అశ్వారావుపేట టౌన్, ప్రభాతవార్త:*
ఉపాధ్యాయుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని పిఆర్‌టియు ప్రధాన కార్యదర్శి రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం పేటలో ఉపాధ్యాయ సమస్యలపై నల్లబ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులకు నూతన 2వ పిఆర్‌సి కమీషన్ వెంటనే ఏర్పాటు చేసి 30శాతం ఐఆర్ ప్రకటించాలని, నామమాత్ర రుసుముతో ఇండ్ల స్థలాలు కేటాయించాలని, సిపిఎస్‌ను రద్దు చేయాలని, పెండింగ్‌లో ఉన్న డిఎ, పిఆర్‌సి బకాయిలు విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బజ్జూరి వెంకటేశ్వరావు, అమృత కుమారి, రామినేని రామ్‌ప్రసాద్, ఎస్‌వి సత్యనారాయణ, హెచ్‌ఎం నర్సింహారావు, సంగీత, ఉమామహేశ్వరరావు, గణేష్, అప్పారావు, విజయలక్ష్మి, లలిత, సృజన, ప్రసాద్, కుమారి పాఆల్గొన్నారు.

## బచ్చువారిగూడెంలో తల్లిపాల వారోత్సవాలు



*అశ్వారావుపేట అర్బన్, ఆగస్టు 2 ప్రభాతవార్త:*
మండల పరిధిలోని బచ్చువారిగూడెం పంచాయతీలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గంగా భవాని మాట్లాడుతూ బిడ్డ పుట్టిన ఆరు నెలల వరకూ తల్లి పాలు మాత్రమే ఇవ్వాలని, తల్లిపాలు బిడ్డకు మొదటి టీకా అని వివరించారు. ఈ క్రమంలో చిన్నారికి అన్నప్రాసన కార్యక్రమాన్ని, గర్భవతులకు సీమంతాలను నిర్వహించి తల్లులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ రజని, లావణ్య, విజయ కుమారి, చెల్లమ్మ, విజయశాంతి, ఆశాలు శాంతి, రాములమ్మ, గ్రామస్థులు పాల్గొన్నారు.

## నేడు సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

*అశ్వారావుపేట అర్బన్, ప్రభాతవార్త:*
రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి నేడు ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పాలాభిషేకం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు బండి పుల్లారావు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ముఖ్యమంత్రి కెసిఆర్ రైతు రుణమాఫీ పూర్తి చేయాలని ఆర్థిక శాఖకు ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో ఈ పాలాభిషేకం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున మండలంలోని నాయకులు, రైతులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.

## స్వల్పంగా పెరిగిన పామాయిల్ ధర

### టన్ను పామాయిల్ ధర రూ.13,091లు

*అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 2 ప్రభాతవార్త:*



ఆగస్టు నెలకు గాను టన్ను పామాయిల్ ధర రూ.13,091లు ప్రకటిస్తూ ఆయిల్‌ఫెడ్ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. గత నెల ధరను పోల్చుకుంటే ఆగస్టు నెలకు గాను రూ.468లు స్వల్పంగా పెరిగింది. జూలై నెలకు గాను రూ.12,623లు ఉండగా ప్రస్తుతం స్వల్పంగా పెరగడంతో రైతులు కాస్త ఊపిరి పీల్చుకున్నారు.

## తొలిమెట్టుపై ఉపాధ్యాయులకు శిక్షణ



*దమ్మపేట, ఆగస్టు 2 ప్రభాతవార్త:*
పట్వారిగూడెం హైస్కూల్‌లో మండల స్థాయిలో తొలిమెట్టు కార్యక్రమంపై ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఎంఇఓ కీసరి లక్ష్మి, ఎఫ్ఎల్ఎన్ నోడల్ అధికారి పి జగపతితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఇఓ మాట్లాడుతూ ప్రాథమిక స్థాయి విద్యలో కనీస అభ్యసన సామర్థ్యాలను ప్రతీ విద్యార్థి సాదించే విధంగా తొలిమెట్టు శిక్షణా కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిందని అన్నారు. ఈ విధానంలో చదవడం, రాయడంపై ప్రత్యేక శ్రద్ధ వహించడం ద్వారా వెనుకబడిన విద్యార్థులు సైతం నైపుణ్యాలను మెరుగుపర్చుకొని ప్రతిభసాధిస్తారని అన్నారు. డిఇఓ సోమశేఖర శర్మ సందర్శించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌పిలు ఆర్ కృష్ణారావు, మంజు శ్రీ, సిఆర్‌పిలు, ఎంఆర్‌సి సిబ్బంది 66మందిఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## డ్రమ్ సీడర్‌పై రైతులకు అవగాహన

*దమ్మపేట, ఆగస్టు 2 ప్రభాతవార్త:*
మండలంలోని కొడిశల గూడెం గ్రామంలో రైతులకు డ్రమ్ సీడర్ వినియోగంపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఐటిసి



బంగారు భవిష్యత్ సహకారంతో సొసైటీ ఫర్ సంపూర్ణ గ్రామ స్వరాజ్ స్వచ్ఛంద సంస్థ వారి సూచనలతో రైతు పొలంలో డ్రమ్‌సీడర్‌తో వరి విత్తనాలు విత్తడం జరిగింది. ఈ సందర్భంగా పిడి కృష్ణ కిషోర్ మాట్లాడుతూ సాధారణ వరి సాగు చేసే అన్ని నేలల్లో డ్రమ్ సీడర్ విధానం వాడొచ్చని అన్నారు. విత్తన రకాన్ని బట్టి ఎకరానికి 8 నుండి 12 కేజీల వరకూ సరిపోతుందని ఈ విధానం వలన 25శాతం నీరు ఆదా అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రమా మణి, సతీష్, రంగారావు, రమేష్, రైతు పెనుబల్లి శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

## మణిపూర్ హింసపై నిరసన




*అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 02, ప్రభాతవార్త*
ప్రజాస్వామ్యంలో రోజు, రోజుకూ ప్రజలకు, ముఖ్యంగా స్త్రీలకు రక్షణ కరువైపోతుందని, మణిపూర్‌లోస్త్రీలపై జరిగిన హింసాత్మక ఘటన హేయమైన చర్యకు నిరసనగా బుధవారం మండల కేంద్రంలో ఫాస్టర్స్ ఫెలోషిప్‌ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఫాస్టర్లు మాట్లాడుతూ భారత దేశంలో విభిన్న మతాలు ఉన్నాయని, అన్ని మతాల వారు అన్నదమ్ములు, అక్క చెల్లెళ్ళ వలె కలిసి ఉంటున్నారని, కొన్ని అరాచకశక్తుల మూలంగా దేశంలో అల్లర్లు జరుగుతున్నాయని, మహిళలు అని కూడా చూడకుండా సభ్య సమాజం సిగ్గుతోతల వంచుకునేలా వివస్త్రలను చేసి, అత్యాచారం చేసి, హతమార్చిన దుండగులను కఠినంగా శిక్షించాలనిస్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఆర్.ఐ మధుకు వినతి పత్రం అందజేశారు.




## పశువులకు నట్టల నివారణ మందులు పంపిణీ



*దమ్మపేట ఏజెన్సీ, ఆగస్టు 2, ప్రభాతవార్త:*
మండలంలోని ముష్టిబండ గ్రామంలో గేదెలకు మరియు పశువులకు నట్టల నివారణకు బుధవారం ఉచిత మందుల పంపిణీ కార్యక్రమాన్ని మండల పశువైద్యాధికారి మన్యం రమేష్‌బాబు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన పశువుల యజమానులకు నట్టల నివారణ మందులను అందించారు. అనంతరం

ఆయన మాట్లాడుతూ పశువులలో వ్యాధి నిరోధక టీకాలు వేసే ముందు నట్టణ నివారణ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. దీని వల్ల పశువులలో వ్యాది నిరోధక శక్తి పెంపొందుతుందని తెలిపారు. ఈనెల 7వ తేదీ నుండి మండలంలో పశువులకు గాలి కుంటు నివారణ టీకాలు కూడా వేయడం జరుగుతుందన్నారు. మండలంలోని పశువుల యజమానులు అందరూ ఈ కార్య్కమాన్ని సధ్వినియోగం చేసుకోవాలని తెలిపారు. బుధవారం ముష్టిబండ, నాచారం, మొద్దులగూడెంలో పశువైద్య సిబ్బంది పాల్గొని 1817 పశువులకు నట్టల నివారణ మందులు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని ఆయా గ్రామాల పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు

## నారు పెంచి నాట్లు వేసే విధానానికి స్వస్తి



*దమ్మపేట ఏజెన్సీ, ఆగస్టు 2, ప్రభాతవార్త:*
మండల పరిధిలోని కొడిశలగూడెం గ్రామంలో పెనుబల్లి శేషగిరిరావు 2 : 00 డ్రమ్ షీడర్‌ను ఉపయోగించి వరి విత్తనాలను విత్తడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్‌జిఎస్ పీడీ కృష్ణ కిషోర్ మాట్లాడుతూ సాధారణ వరి సాగు చేసే అన్ని నేల రకాలలో డ్రమ్ షీడర్ విధానాన్ని చేపట్టవచ్చని, ముందుగా భూమిని సిద్ధం చేసుకొని వీలైనంత వరకు చదునుగా ఉండేలా చూసుకోవాలన్నారు. విత్తన రకాలను బట్టి ఎకరాకు 8 నుండి 12 కేజీల వరకు సరిపోతుందన్నారు. ఈ విధానం వల్ల 25 శాతం వరకు నీరు ఆదా అవుతుందని తెలిపారు. ఈ విధానంలో కూలీల ఖర్చు కూడా ఆదా అవుతుందని, దీనిని ఐటీసీ బంగారు భవిష్యత్ మరియు సొసైటీ ఫర్ సంపూర్ణ గ్రామ స్వరాజ్ స్వచ్ఛంద రైతు సంస్థలు ప్రోత్సహిస్తున్నాయని తెలిపారు. ఈ విధానం ద్వారా నారు పెంచి నాట్లు వేసే విధానానికి స్వస్తి చెప్పవచ్చని ఆయన తెలిపారు. ఈ విధానం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ పర్ సంపూర్ణ గ్రామ స్వరాజ్ సంస్థ ప్రెసిడెంట్ రమణమణి, ప్రాజెక్టు ఆఫీసర్ సతీష్, ప్రాజెక్టు కోఆర్డినేటర్‌రంగారావు, కమ్యూనిటీఆర్గనైజర్‌రమేష్, ెపాల్గొన్నారు.

## 108 నూతన వాహనాన్ని ప్రారంభించిన యంపిపి

*అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 02, ప్రభాతవార్త*
ప్రజలకు అత్యవసర వైద్య సేవలు అందించేందుకు మండలానికి నూతన 108 వాహనాన్ని మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో యంపిపి సున్నం లలిత, సర్పంచ్ బోడా పద్మ, యస్.ఐ షాహినాలు రిబ్బన్ కట్‌చేసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు అత్యవసర సమయంలో ఉపయోగపడేందుకు తెలంగాణా ప్రభుత్వం నూతన వాహనాలుఏర్పాటు చేయటం హర్షనీయమని, ఒక్క ఫోన్ కాల్‌లో ఇంటికి అంబులెన్స్ వస్తుందని, మండల ప్రజలుఅత్యవసర పరిస్థితులలో సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక పెద్దలు గాంధీ, వెంటేశ్వరరావు, భీముడు, రాంబాబు, 108 సిబ్బంది కళాధర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## జాలిముడి బ్యాక్‌వాటర్, వరదల వలన మోటార్లు
# కాలిపోయిన రైతులకు పరిహారం అందించాలి: బొంతు రాంబాబు



వైరా,ఆగస్ట్02,ప్రభాతవార్త: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు జాలిముడి బ్యాక్‌వాటర్ వలన వైరా మండలం దాచాపురం, గన్నవరం రైతులకు చెందిన 70 వ్యవసాయ విద్యుత్ మోటార్లు కాలిపోయాయి. అదేవిధంగా చెరకు తోటలకు ఇసుక చెత్త మెటా వేసిందని, వరదలు వలన నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. బుధవారం వైరా మండలంలో వరదలు వలన కాలిపోయిన మోటార్లు, దెబ్బతిన్న పంటలను, మెటా వేసిన పొలాలను తెలంగాణ రైతు సంఘం పరిశీలించింది. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ వరదలు వలన జరిగిన నష్టం పై సర్వే కూడా చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం సరికాదని అన్నారు. రాష్ట్ర మంత్రివర్గం ప్రభుత్వ వరద నష్ట సహాయం రూ.500కోట్లు ప్రకటించిందని మరింతగా నష్టపరిహారం కోసం నిధులు కేటాయింపు పెంచాలని, మోటార్లు కాలిపోయిన రైతులు మరమ్మత్తులకు ఒక్కో మోటార్‌కు రూ.7వేలు ఖర్చు పెట్టాల్సి వచ్చిందన్నారు. మోటార్లు కాలిపోయిన రైతులకు పంట దెబ్బతిన్న రైతులకు పొలాల్లో ఇసుక మెటా వేసిన రైతులకు పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం వైరా మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు, మాగంటి తిరుమలరావు, వేల్పుల రోశయ్య, జవ్వాజి శ్రీనివాసరావు, గరిడేపల్లి కృష్ణ, మడుపల్లి రాయప్ప, వేల్పుల మైసయ్య, మాగంటి నవీన్, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాలకవర్గం సంత అభివృద్ధి కొరకు తీర్మానాలు



కారేపల్లి, ఆగస్టు 2, ప్రభాతవార్త : కారేపల్లి మండల కేంద్రమైన కారేపల్లి సంత వెంకటేశ్వరస్వామి ఆలయంలో పలు అభివృద్ధి పనుల కోసం పాలకవర్గం తీర్మానాలు ఆమోదించారు. దేవాదాయ శాఖ సంత ఆలయ ఛైర్మన్ అడ్డగోడ ఐలయ్య అధ్యక్షతన ఈవో ఎన్ శేషయ్య ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధిలో భాగంగా కాంఫౌండ్ వాల్ నిర్మాణం ఇతర అభివృద్ధి పనులకు సంబంధించి ప్రభుత్వం ద్వారా నిదులు సమకూర్చుకోవాలని తీర్మానించారు. ఈ ప్రాంతంలో నిర్వహించబడుతున్న సంతలో మౌలిక సదుపాయాలు సమకూర్చుకునేందుకు నిదులుకేటాయింపు జరగాలన్నారు. ఈ సందర్భంగా సంత ఛైర్మన్ మాట్లాడుతూ.... సంతకు వచ్చే ప్రజలకు త్రాగునీరుతో పాటు ఇతర సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రధానంగా సంత చుట్టు కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేయడంతో పాటు ప్రధాన గేటు ఏర్పాటు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పగడాల మోహన్‌కృష్ణ, ఆలయ కమిటీ సభ్యులు బానోత్ మంగిలాల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## నత్త నడకన రహదారి మార్గం పనులు - ఇబ్బందులు పడుతున్న ప్రజలు





కారేపల్లి, ఆగస్టు 2, ప్రభాతవార్త : బీటీ రహదారి మార్గం పనులు నత్త నడకన కొనసాగుతుండడంతో రహదారి బురదమయంగా మారి స్దానికులు ఇబ్బంది పడుతున్న వైనమిది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.... సింగరేణి మండలం పాత కమలాపురం గ్రామం నుంచి లింకు రహదారి మార్గం ఏర్పాటుకు సుమారు రూ. 2కోట్ల వ్యయంతో ఇటీవల నిర్మాణపు పనులు జూన్ నెలలో ప్రారంభించారు. అయితే పనులు నిర్వహిస్తున్న సంబందిత కాంట్రాక్టర్ జాప్యం చేస్తుండడంతో నేడు వర్షాలకు బురదమయంగా మారి ప్రజలకు వాహనదారులకు ఈ మార్గంలో ప్రయాణం చేయడం ఇబ్బందికరంగా మారింది. అయితే ప్రస్తుతం నిర్మాణం చేపట్టిన ఈ మార్గం బాలుతండా ద్వారా పొన్నెకల్లు వరకు ఏర్పాఉట చేయాల్సి ఉంది. దీనికి సంబంధించి ఐటీడీఏ డిఈ వివరణ అడగ్గా సంబంధిత కాంట్రాక్టర్‌తో మాట్లాడి త్వరితగతిన పనులు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## మండలంలో పర్యటించిన మదన్‌లాల్





వైరా,ఆగస్ట్02,ప్రభాతవార్త: వైరా మండలం పాలడుగు, తాటిపూడి గ్రామాల్లో బుధవారం వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ పర్యటించారు. పాలడుగు గ్రామంలో రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఓర్సు రాకేష్‌ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఓర్సు చిన్న వెంకటేశ్వర్లు అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న మదన్‌లాల్ అక్కడికి వెళ్లి వెంకటేశ్వర్లును పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. తమ్మారపు భాస్కర్‌రావును పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. తాటిపూడి గ్రామంలో అనారోగ్యంతో హాస్పిటల్ చికిత్స పొంది ఇంటికి వచ్చిన తాతా వెంకటేశ్వరరావును పరామర్శించిన మదన్‌లాల్ వెంకటేశ్వరరావు ఆరోగ్య పరిస్థితిని తాతా నిర్మలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మేడూరి రామారావు, మాదినేని ప్రసాద్, కొత్తా వెంకటేశ్వరరావు, ఇరుపార్శపు భాస్కర్‌రావు, గుజ్జర్లపూడి దేవరాజు, దొంతెబోయిన గోపి, రాజు, కోసూరి రామకృష్ణ, ఆదూరి ప్రేమ్‌కుమార్, యండ్రాతి గోపాలరావు, ఏలూరి నర్సింహారావు, నల్లమోతు లక్ష్మీనారాయణ, ఇలారపు వాసు, ఓంకార్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరా నిలిపివేత

కారేపల్లి, ఆగస్టు 2, ప్రభాతవార్త : మండల పరిధిలోని గురువారం రోజున విద్యుత్ లైన్‌లో మరమ్మత్తుల దృష్ట్యా విద్యుత్ సరఫరా నిలిపివేయబడిందని ఏఈ విజయ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇల్లందు నుండి చీమలపాడు , భాగ్యనగర్ తండా సబ్ స్టేషన్లకు వచ్చే 33కేవి లైనులో మరమ్మత్తుల దృష్ట్యా విద్యుత్ సరఫరా నిలిపివేయబడిందన్నారు. చీమలపాడు భాగ్యన గర్ సభ్ స్టేషన్ల పరిధిలో గల అన్ని గ్రామాలకు ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు గృహ వ్యవసాయ విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్న దృష్ట్యా విద్యుత్ వినియోగదారులు సహకరించాల్సిందిగా కోరారు.

## పొలం ధ్వంసం కేసులో 14మందిపై కేసు నమోదు

కారేపల్లి, ఆగస్టు 2, ప్రభాతవార్త : భాగ్యనగర్ తండాకు చెందిన ఇస్లావత్ తారాచంద్‌కు చెందిన వరి పొలంలోకి అక్రమంగా ప్రవేశించి పొలం గట్లను ధ్వంసం చేసని సూర్యతం డాకు చెందిన 14మందిపై కేసు నమోదైంది. ఫిర్యాదు ప్రకారం ఇస్లావత్ తారాచంద్ 2003బైనామాతో 5ఎకరాలు 28కుంటలు కొనుగోలు చేశారు. అప్పటి నుండి తారాచంద్ సాగు చేసుకుంటుండగా బుధవారం గుగులోత్ సోమ్లా, బానోత్ హుసెన్ ఆద్వర్యంలో 12మంది పొలంలోకి అక్రమంగా ప్రవేశించి దుగాలను, మడులను ద్వంసం చేసి అంతు చూస్తామని తమ కుటుంబ సభ్యులను బెదిరించినట్లు ఫిర్యాదు చెయ్యగా వారిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నామని ఎస్ఐ పి రామారావు తెలిపారు.




## గ్రామ పంచాయితీ వర్కర్లకు విజయబాయి సంఘీభావం



కారేపల్లి, ఆగస్టు 2, ప్రభాతవార్త : కారేపల్లి మండల కేంద్రమైన కారేపల్లిలో గల ఎంపీడీవో కార్యాలయం ముందు గత 28రోజులుగా గ్రామ పంచాయితీ వర్కర్లు చేస్తున్న సమ్మెకు మద్దతుగా బుధవారం వైరా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు బానోతు విజయబాయి సంఘీభావం తెలిపారు. గ్రామ పంచాయితీ కార్మికులకు మధ్యాహ్న భోజనాన్ని స్వయంగా వడ్డించి గ్రామ పంచాయితీ కార్మికులు చేస్తున్న సమ్మె న్యాయబద్దమైనదని కార్మికుల న్యాయమైన కోరికలు తీర్చాలని డిమాండ్ చేశారు. ఎల్లవేళలా అండదండగా ఉంటానని భవిష్యత్తులో గ్రామ పంచాయితీ కార్మికులు తీసుకునే ఏ కార్యక్రమానికైనా తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తారని ఆమె భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఈమ్మడి తిరుపతిరావు, గూగుల్ శ్రీనునాయక్, నాగేశ్వరరావు, హేమ్లు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## శేషమ్మకు నివాళులర్పించిన ఎమ్మెల్యే



కారేపల్లి, ఆగస్టు 2, ప్రభాతవార్త : కారేపల్లి మండల కేంద్రమైన కారేపల్లి గ్రామానికి చెందిన ప్రముక వ్యాపారవేత్త మండేపూడి వెంకటయ్య సతీమణి మండెపూడి శేషమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం ఖమ్మంలో గణేష్ గార్డెన్‌లో దశదిన కార్యక్రమానికి వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ హాజరై చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైరా మాజీ ఆత్మ కమిటీ ఛైర్మన్ ముత్యాల సత్యనారాయణ, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, జిల్లా నాయకులు, ప్రముఖ న్యాయవాది నర్సింగ్ శ్రీనివాస్, నాయకులు అజ్మీర వీరన్న, కొనగళ్ళ శ్రీకాంత్, వివిధ పార్టీల నేతలు తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించండి

కారేపల్లి, ఆగస్టు 2, ప్రభాతవార్త :



కారేపల్లి మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాల్సిందిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కారేపల్లి రూరల్ సీఐ తిరుపతి రెడ్డి బుధవారం పేర్కొన్నారు. కారేపల్లి సర్కిల్ పోలీస్ స్టేషన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో సీఐ మాట్లాడుతూ.... వివిద కేసులకు సంబంధించి ఎవరైనా నేరుగా పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేసిన క్రమంలో పూర్వపరాలు పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. మధ్యవర్తుల మాటలను నమ్మి మోసపోద్దని సూచించారు. ప్రజలందరూ ట్రాపిక్ నిబందనలు పాటించాలని, అతిక్రమిస్తే జరిమానాలు తప్పవని కేసులు నమోదవుతాయని పేర్కొన్నారు. బాధితులకు ఖచ్చితంగా న్యాయం జరుగుతుందని తెలియజేస్తూ చట్టవ్యతిరేకంగా వ్యవహరిస్తూ శాంతి భద్రతల పరిస్దితులకు భంగం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ఈ సమావేశంలో పి రామారావు తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి తహసీల్దార్‌గా యోగీశ్వరరావు

### బదిలీపై వెళ్తున్న శ్రీనివాసరావును సన్మానించిన సిబ్బంది





సత్తుపల్లి, ఆగస్టు 2, ప్రభాతవార్త: సత్తుపల్లి తహసీల్దార్‌గా విధులలో ఉన్న తేళ్ల శ్రీనివాసరావును మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండల తహసీల్దార్‌గా బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ వీపి. గౌతమ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈయన స్థానంలో మహబూబాబాద్ జిల్లా నుండి సత్తుపల్లి తహసీల్దార్‌గా కె. యోగీశ్వరరావు బాధ్యతలు స్వీకరించారు. 2018 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కల్లూరు తహసీల్దార్‌గా యోగీశ్వరరావు పనిచేశారు. తిరిగి మరలా అ సెంబ్లీ ఎన్నికల సమయంలో ఇక్కడకు రావడం జరిగిది.

### తహసీల్దార్ శ్రీనివాసరావుకు ఘనంగా వీడ్కోలు

సత్తుపల్లి తహసీల్దార్‌గా టి. శ్రీనివాసరావు 15నెలల పాటు విధులు నిర్వహించి ఎన్నికల సందర్భంగా ఉన్నతాధికారులు ఈయనను బదిలీ చేయడం జరిగింది. బదిలీపై వెళ్తున్న శ్రీనివాసరావును కార్యాలయంలో బుధవారం సిబ్బంది, మరియు పలు పార్టీలకు చెందిన ప్రజా ప్రతినిధులు, పట్టణ ప్రముఖులు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈయన 15 నెలల పాటు మండలంలో కింది స్థాయి సిబ్బందిపాటు అన్ని వర్గాలకు చెందిన ప్రజలతో మమేకమై మంచి అ ధికారిగా గుర్తింపు చెప్పుకున్నారు. ఈయన అంత త్వరగా బదిలీని పలువురు నమ్మలేక పోతున్నారు. మండలంలో అణతికాలంలో మంచి పేరు తెచ్చుకున్న తహసీల్దార్ శ్రీనివాసరావు ఇప్పుడు విధులు నిర్వహించే ప్రాంతంలో కూడా మంచి సేవలందించి పేరు తెచ్చుకోవాలని సొసైటీ డైరెక్టర్ వల్లగుండ్ల నర్సింహారావు, రేజర్ల ఎంపిటీసీ ఈసంపల్లి వెంకటేశ్వరరావు, డీలర్ల సంఘం నాయకులు కంటె అప్పారావు, పీఆర్‌టియు రాష్ట్ర నాయకులు, స్వచ్ఛంధ సంస్థ ల సమన్వయ కర్త ప్రసాద్,, ఆ సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు రత్నాకర్, మధుసుధనచారి, చెన్నకేశ్వరెడ్డి, ఆర్‌ఐలు నరేష్, జాన్‌మియా, సిబ్బంది శ్రీనివాసరావు, పలువురు పట్టణ ప్రముఖులు ఆత్మీయ సత్కారం చేశారు. సత్తుపల్లి తహసీల్దార్‌గా కె. యోగీశ్వరరావు బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆర్‌ఐలు నరేష్, జాన్‌మియా, సిబ్బంది స్వాగతం పలికారు.

# వీఆర్‌ఏల కుటుంబాల్లో వెలుగులు నింపుతున్న కేసీఆర్





కల్లూరు, ఆగస్టు 02, ప్రభాతవార్త: వీఆర్‌ఏలను క్రమబద్ధీకరించడంలో, వారి కుటుంబాలలో తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ వెలుగులు నింపుతున్నారని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. బుధవారం కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో ఏర్పాటు చేసిన వీఆర్‌ఏల ఆత్మీయ సభ సందర్భంగా ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే సండ్ర మాట్లాడుతూ వీఆర్‌ఏల వెట్టి చాకిరి నుంచి విముక్తి చేసిన వారి ఆత్మ గౌరవాన్ని పెంచిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనని అన్నారు. కనీస వేతనం, న్యాయమైన సమస్యల పరిష్కారంలో తెలంగాణ ప్రభుత్వానిదని వివరించారు. ఉద్యోగ భద్రతతో మూడు కేటగిరిలలో వీఆర్‌ఏలను పలు విభాగాలలో సర్దు చేయటం జరుగుతుందని రాష్ట్రంలో 21 వేల మంది వీఆర్‌ఏలు లబ్ది పొందుతున్నారని పేర్కొన్నారు. బానిసత్వం నుంచి రక్షించిన ఘనత ఈ రాష్ట్ర ప్రభుత్వానిదే నని పేర్కొన్నారు. వెట్టి చాకిరి నుంచి విముక్తిని చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్‌ను రాబోయే రోజుల్లో అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జట్పిటిసి కట్టా అజయ్‌కుమార్, పెనుబల్లి ఎంపిపి లక్కినేని అలేఖ్య, రైతు సమన్వయ సమితి సభ్యులు డాక్టర్ లక్కినేని రఘు, కల్లూరు సొసైటి చైర్మన్ బోబోలు లక్ష్మణరావు, పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులతో పాటు వీఆర్‌ఓల జిల్లా నాయకులు, వీఆర్వోలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. అనంతరం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయితీ కార్మికులు, అంగన్‌వాడీ టీచర్లు, మార్కెట్ కమిటి సిబ్బంది, గోపాలమిత్రలను క్రమబద్ధీకరించాలని, వారి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యే సండ్రకు వినతిపత్రం అందజేశారు.

## అనారోగ్య బాధితునికి ఆర్థిక సహాయం



కల్లూరు, ఆగస్టు 02, ప్రభాతవార్త: కల్లూరు శాంతినగర్‌కు చెందిన మాతిపోగు రవికి స్థానిక ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆర్థిక సహాయం అందజేశారు. రవి గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతుండగా వైద్యం నిమిత్తం అయ్యే ఖర్చులను ప్రభుత్వం తరపున భరిస్తామని హామి ఇచ్చారు. ధైర్యంగా ఉండాలని, వైద్యం పట్ల తాము అండగా ఉంటామని ఎమ్మెల్యే వారి కుటుంబానికి హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెదకంటి రామకృష్ణ, కొరకొప్పు ప్రసాద్, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, ఖమ్మంపాటి పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో మట్టా దంపతుల పరామర్శలు



కల్లూరు, ఆగస్టు 02, ప్రభాతవార్త: ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ బుధవారం కల్లూరు మండలంలో పర్యటించి పలు కుటుంబాలను పరామర్శించారు. పేరువంచలో ప్రమాదవశాత్తు గాయపడ్డ చిన్నంశెట్టి నాగరాజును పరామర్శించారు. చెన్నూరులో కీ.శే. గూడ రామప్ప దశదిన కర్మలో పాల్గొని వారి చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కెవిఆర్, భుక్య శివకుమార్ నాయక్, ఈలప్రోలు పుల్లయ్య, షేక్ బాజి, ఎండి. ఫక్రుద్దీన్, వేమిరెడ్డి వెంకటరెడ్డి, ఉబ్బన అశోక్, బదుగు వెంకటేశ్వరరావు, షేక్ సైదులు కొండపల్లి మురళి, గుమ్మా అనిల్, కోట బన్నీ, చింతల దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## నేరస్థులను పట్టుకుంటాం ... దర్యాప్తు ముమ్మరం : సీఐ



సత్తుపల్లి, ఆగస్టు 01, ప్రభాతవార్త: అమాయకులైనటువంటి తల్లి,కొడుకులను అతి దారుణంగా హత్య చేసిన నేరస్థులను పట్టుకొని తీరుతామని ధర్యాప్తు ముమ్మరం చేశామని సీఐ జిల్లెలమూడి మోహన్‌బాబు బుధవారం ప్రభాతవార్తతో అన్నారు. మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో వృద్ధురాలైన తులసమ్మ మరియు వికలాంగుడైన ఆమె కమారుడు సత్యనారాయణలను ఇంట్లో అతి కిరాతకంగా పీకలు కోసి హత్య చేయడం జరిగింది. ఇలాంటి సంఘటన ఈ గ్రామంలో మునుపెన్నడు జరిగిన దాఖలాల్లేకపోవడంతో గ్రామంలోని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఈ దారుణ సంఘటనకు పాల్పడిన అనుమానిత వ్యక్తులను స్టేషన్‌కు పలిపించి విచారిస్తున్నామని, ధర్యాప్తు ముమ్మరం చేశామని, త్వర లోనే నేరస్థులను పట్టుకొని తీరు తామని సీఐ మోహన్ బాబు అన్నారు. దుండ గులను పట్టుకునేం దుకు ఖమ్మం నుండి ప్రత్యేక క్లూస్ టీమ్ బృందంతో పాటు డాగ్ స్క్వాడ్‌ను రంగంలోకి దింపామని సీఐ తెలిపారు.




## విద్యార్థులకు నోట్ పుస్తకాలు వితరణ




పెనుబల్లి, ఆగస్టు 02, ప్రభాతవార్త: లయన్స్ క్లబ్ ఆఫ్ సప్తపది వియం. బంజర్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని కొత్త కారాయిగూడెం, పాత కారాయిగూడెం, కారాయిగూడెం తండా, కొత్త కారాయిగూడెం హెచ్‌డబ్ల్యూ, లంకాసాగర్, సూరయ్య బంజర్, సూరయ్య బంజర్ తండా, సూరయ్యబంజర్ హెచ్‌డబ్ల్యూ, కోండ్రుపాడు, అగ్రహారం తదితర ప్రైమరీ స్కూళ్ళ నందు బుధవారం విద్యార్థులకు నోట్ పుస్తకాలు వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్ లయన్ ఎస్‌కె. అబ్దుల్ సలాం, లయన్ దేశిన్ని శ్రీనివాసరావు, ప్రెసిడెంట్ లయన్ పోట్రు వెంకటేశ్వరరావు, సెక్రటరి లయన్ సుంకర సత్యనారాయణ, పాస్ట్ ప్రెసిడెంట్ లయన్ నాళ్ళ జయరాం, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

### క్యూ ఆర్ కోడ్‌తో డిజిటల్ ఆటో ట్యాప్ నెంబర్లు పంపిణీ



పెనుబల్లి, ఆగస్టు 02, ప్రభాతవార్త: మండల పరిధిలోని వియం. బంజర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గల ఆటో యూనియన్, ఆటో అడ్డా వారికి బుధవారం ఎస్సై సూరజ్ క్యూఆర్ కోడ్‌తో డిజిటల్ ఆటో ట్యాప్ నెంబర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై సూరజ్ మాట్లాడుతూ ఇంకా మండల పరిధిలోని ఆటో ట్యాప్ నెంబర్లు రానివాళ్ళు ఎవరైనా ఉంటే వారు పోలీస్‌స్టేషన్‌కు వచ్చి వారి వివరాలు, ఆటో కాగితాలు, డ్రైవింగ్ లైసెన్సు, ఆధార్ కార్డు జిరాక్స్‌తో నమోదు చేసుకోవాలని, ఈ అవకాశం ఒక వారానికి మాత్రమే ఉందని, వారం తరువాత డిజిటల్ ట్యాప్ నెంబర్లు లేని ఆటోలను సీజ్ చేయటం జరుగుతుందని ఎస్సై తెలిపారు.

## నూతన సీఐని కలిసిన టీడీపీ నేతలు



సత్తుపల్లి, ఆగస్టు 01, ప్రభాతవార్త: సత్తుపల్లి పట్టణ సీఐగా నూతనంగా నియమితులైన జిల్లెల మూడి మోహన్ బాబును తెలుగు దేశం పార్టీ నాయకులు బుధవారం పోలీస్ స్టేషన్‌లో కలిశారు. తెలుగుదేశం పార్టీ ఖమ్మం పార్లమెంటరీ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బొంతు శ్రీనివాసరావు, ఆ పార్టీ మండల వర్కింగ్ అధ్యక్షుడు మోరంపూడి రవి, ఖమ్మం పార్లమెంటరీ తొలి యువత నాయకుడు రామకోటేశ్వరరావు, ఆ పార్టీ జిల్లా నాయకులు ముప్పటి శ్యామ్ సుధాకర్‌లు సీఐని మర్యాదపూరంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. వారితో పాటు ఈ కార్యక్రమంలో టీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కోట సత్యనారాయణ శుభాకాంక్షలు తెలిపారు. శాంతి భద్రతల విషయంలో పోలీసులకు తమపార్టీ ఎల్ల వేళలా సహాయ సహకారాలతో ఉంటుందని అన్నారు.

## ఉరవ కాల్వ నిర్మాణ పనులను తక్షణమే చేపట్టాలి



**కామేపల్లి, ఆగస్టు 2 ప్రభాతవార్త :**

ఉరవ కాల్వ నిర్మాణ పనులను తక్షణమే చేపట్టి పూర్తి చేసి లాకరులను ఏర్పాటు చేసి పొలాలకు సాగు నీరు అందించి ఆదుకోవాలని కామేపల్లి మండలం జాస్తిపల్లి గ్రామ ఆయకట్టు రైతులు డిమాండ్ చేశారు.గ్రామంలో సింగిడి బంధం నుండి దంతాల చెరువు వైపు వెలుతున్న కాల్వ వద్ద నిర్మాణ పనులు చేపట్టాలని కోరుతూ రైతులు బుధవారం నీళ్ళలో దిగి ఆందోళన నిర్వహించారు.కాల్వ ద్వారా దిగువ రైతుల పంట పొలాలకు నీరు అందించే విధంగా ఉరవకాల్వ నిర్మాణం చేపట్టాలని అన్నారు.ఈ విషయమై సంబంధిత కాంట్రాక్టర్ ప్రత్యేక చొరవ తీసుకుని కాల్వ నిర్మాణం చేయాలని కోరారు.దిగువ రైతులు నీరు అందక అష్టకష్టాలు పడుతున్నట్లు తెలిపారు.పనులు నిర్వహించని యెడల ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని ఆయకట్టు రైతులు దేవెండ్ల రామకృష్ణ, దేవెండ్ల చిన్న మల్లయ్య,ఉప్పతల రామయ్య,దేవెండ్ల రామకోటి హెచ్చరించారు.ఈ ఆందోళన కార్యక్రమంలో ఆయకట్టు రైతులు రాయల గురవయ్య, బత్తుల వీరయ్య,చల్లా పిచ్చయ్య,బత్తుల నర్సింహారావు, వెంకటేశ్వర్లు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## సీట్లు సాధించిన విద్యార్థులకు ఘన సన్మానం



**కామేపల్లి, ఆగస్టు 2 ప్రభాతవార్త:**

కామేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2022-23 విద్యా సంవత్సరంలో ఎంపీసీ సెకండ్ ఇయర్ అభ్యసించిన విద్యార్థులు ఎల్ తరుణ్ ఎన్ఐటీ జలంధర్‌లో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ సీఎస్ఈ విభాగంలో సీటు సాధించగా ఆర్.వినయ్ ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్ (ఓయూసీ)హైదరాబాద్‌లో ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ (ఈసీఈ) విభాగం నుండి సీటు సాధించడం జరిగింది.దీంతో ఆ ఇరువురు విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ బి.విద్యాసాగర్,అధ్యాపకులు,సిబ్బంది బుధవారం అభినందించి వారికి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.అనంతరం ప్రిన్సిపాల్ విద్యాసాగర్ మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం ఇంకా అడ్మిషన్లు జరుగుతూనే ఉన్నాయని, మండలంలోని 10వ,తరగతి పాస్ అయిన విద్యార్థులందరూ ప్రతిభ కలిగిన అధ్యాపకులు బోధిస్తున్న కళాశాలలో అడ్మిషన్లు పొంది ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేసుకోవాలనీ ఆకాంక్షించారు.అనేక జాతీయ స్థాయి అత్యున్నత విద్యాసంస్థలైన ఐఐటీ,ఎన్ఐటీ మొదలగు సంస్థలలో సీట్లు సాధించే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దడం జరుగుతుంది.ఈ అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## కామేపల్లి తహశీల్దార్‌గా శివయ్య

**కామేపల్లి, ఆగస్టు 2 ప్రభాతవార్త :**

కామేపల్లి నూతన తహశీల్దార్‌గా శివయ్య నియమితులయ్యారు.మంగళవారం చేపట్టిన బదిలీలో భాగంగా భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో డిఏవోగా పనిచేస్తున్న శివయ్యను ఖమ్మంకు అటాచ్ చేశారు.అక్కడ నుండి కామేపల్లి నూతన తహశీల్దార్‌గా నియమించారు.కాగా ఇక్కడ విధుల్లో నిర్వహిస్తున్న తహశీల్దార్ కోట రవికుమార్‌ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు అటాచ్ చేశారు.

## రైతు బీమా కొరకు అర్హులైనవారు దరఖాస్తు చేసుకోవాలి

**కామేపల్లి, ఆగస్టు 2 ప్రభాతవార్త:**

ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు జీవిత భీమా పథకం కోసం అర్హులైన రైతులు ఈ నెల 5వ,తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని కామేపల్లి ఏవో బి.తారాదేవి బుధవారం కోరారు.ధరఖాస్తు ఫారాలను రైతులు నేరుగా వచ్చి మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో గాని, సంబంధిత రైతు వేదికల్లో వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులకు గానీ అందజేయాలని ఆమె కోరారు.ఈ మేరకు ప్రచారం నిర్వహించి రైతులను చైతన్య పరుస్తున్నట్లు ఆమె వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఏఇవోలు బి.మహేష్,బి.జగదీశ్వర్,కె.ప్రతిభ,షేక్ మున్నీ,పి.వేదిత,జె.ఉష తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ ప్రసాదుకు సన్మానం



**నేలకొండపల్లి, ఆగస్టు 2 ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు బదిలీ అయి వెళ్తున్న నేలకొండపల్లి మండల తహసీల్దార్ దార ప్రసాదుకు బుధవారం నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉన్నం బ్రహ్మయ్య మాట్లాడుతూ తహసీల్దార్ దార ప్రసాదు సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మజీదు కమిటీ అధ్యక్షుడు ఎస్‌కే.జమాల్, మండల బిఆర్ఎస్ నాయకులు పిన్నబోయిన కోటేశ్వరరావు, యూత్ అధ్యక్షుడు దాసరి ఉదయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు సేవ చేసేందుకు కందాళ ఫౌండేషన్ : కందాళ దీప్తి



**తిరుమలాయపాలెం, ఆగస్టు 2, ప్రభాతవార్త :**

పేద ప్రజలకు నిస్వార్ధంగా సేవ చేయడం కోసమే కందాళ ఫౌండేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి కుమార్తె దీప్తి అన్నారు. తిరుమలాయపాలెం మండలంలోని మేడిదపల్లి, ఇస్లావత్ తండా, కేశతండా, మహమ్మదాపురం, కేశవాపురం, మేకలతండా, కుక్కలతండా, తిప్పారెడ్డిగూడెం గ్రామాల్లో బుధవారం ఆమె పర్యటించారు. తొలుత ప్రభుత్వ పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి విద్యార్థులకి పలు ప్లేటు, గ్లాసులు ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం ఇటీవల మరణించిన వారి కుటుంబాలను పరామర్శించి ఒక్కో కుటుంబానికి రూ. 10వేలను ఆర్ధిక సాయంగా అందించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ చావా వేణుగోపాల్‌కృష్ణ, ఎంపీపీ బోడ మంగీలాల్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాషబోయిన వీరన్న , మండల మహిళా అద్యక్షురాలు కేశరాజు, శ్రీలత, సర్పంచులు, బండ్ల విజయ, సురేష్, దేవరం దేవేందర్‌రెడ్డి, బోడ మందానాయక్, భాషబోయిన శైలజ, యువ నాయకులు ఆర్మీ రవి, మాజీ సొసైటీ అధ్యక్షులు కేశరాజు శ్రీనివాసరావు, గ్రామ శాఖ అధ్యక్షులు ఇస్లావత్ సక్రు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు దోహదం




**కామేపల్లి, ఆగస్టు 2 ప్రభాతవార్త :**

పశువులకు వచ్చే గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు ఎంతగానో ఉపయోగపడుతాయని ఎంపిపి బానోత్ సునీతరాందాస్, మండల పశువైద్యాధికారి డాక్టర్ గోపికృష్ణ,సర్పంచ్ దారావత్ బాలునాయక్ అన్నారు.పశువైద్య, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో కామేపల్లి మండలం బాసిత్ నగర్ గ్రామంలో ఆవుజాతి, గేదె జాతి పశువులకు ఉచిత గాలి కుంటువ్యాధి,ముద్ద వ్యాధి నివారణకు టీకాల కార్యక్రమంను బుధవారం వారు ప్రారంభించారు.నట్టల నివారణ మందులను కూడా పంపిణీ చేశారు.మండల పశువైద్యాధికారి డాక్టర్ గోపికృష్ణ సారథ్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రైతులు,పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.




## గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను సద్వినియోగం చేసుకోవాలి



**నేలకొండపల్లి, ఆగస్టు 2 ప్రభాతవార్త:**

పశువుల పెంపకం చేసే రైతులు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను సద్వినియోగం చేసుకోవాలని నేలకొండపల్లి మండల పశువైద్యాధికారి డాక్టర్ టి.సంజయరెడ్డి వెల్లడించారు. బుధవారం రాజేశ్వరపురం గ్రామం నందు పశువైద్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు, లంపీ చర్మవ్యాధి టీకాలు, ఉచిత నట్టల మందు పంపిణీ శిభిరం విజయవంతమైంది. ఈ శిభిరాన్ని నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య ప్రారంభించారు. ఈ పశువైద్య శిభిరంలో తెల్ల పశువులు 32, గేదెజాతి పశువులు 213 మొత్తం 245 పశువులకు గాలికుంటు, లంపీ చర్మవ్యాధి టీకాలు వేసారు. ఈ సందర్భంగా మండల పశువైద్యాధికారి డాక్టర్ టి.సంజయరెడ్డి మాట్లాడుతూ ప్రతి రైతు తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని అలాగే, తెల్ల పశువులలో లంపీ చర్మవ్యాధి టీకాలు కూడా వేయించాలని ఆయన చెప్పారు. ప్రస్తుత వర్షాకాలంలో గాలికుంటు వ్యాధి వైరస్‌ల ద్వారా వ్యాపిస్తుందని, ఈ వ్యాధి వలన పశువులలో పాలదిగుబడి బాగా తగ్గుతుందని, చూడి పశువులు ఈడ్చుకు పోతాయని, ఎద్దుల పని సామర్ధ్యం తగ్గుతుందని ఆయన చెప్పారు. ఈ పరిస్థితులలో ప్రతి రైతు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పని సరిగా వేయించాలని ఆయన అన్నారు. అలాగే, తెల్ల పశువులలో లంపీ చర్మవ్యాధి టీకాలు కూడా వేయించాలని ఆయన చెప్పారు. ఆవుజాతి, గేదెజాతి పశువులలో నట్టల నివారణ మందులు వేయించాలని ఆయన చెప్పారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వరపురం ఎంపిటిసి మెంబర్ జటంగి చంద్రమ్మ, గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ చిట్యాల రమేష్, పశువైద్య సహాయకులు టి.మురళీ, గోపాలమిత్రులు నరేష్, తాజ్‌పాషా, పాండురంగారావు, వివిఎల్‌వో విశాలాక్షి, మండల బిఆర్ఎస్ నాయకులు వజ్జ శ్రీనివాసరావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాల సమస్యలను పరిష్కరించండి



**నేలకొండపల్లి, ఆగస్టు 2 ప్రభాతవార్త:**

నేలకొండపల్లి లోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల ఎస్సీ బాలికల పాఠశాలలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.మస్తాన్ డిమాండ్ చేసారు. బుధవారం ఇక్కడ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గుర ుకుల ఎస్సీ బాలికల పాఠశాలను సంఘం డివిజన్ కమిటీ నాయకుల బృందం సందర్శించి సమస్యలు తెలుసుకున్నారు. పాఠశాలలోని గదులను, పరిసరాలను, భోజనశాలను వారు పరిశీలించారు. అనంతరం పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.మస్తాన్ మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో దాదాపు 640 మంది పైగా విద్యార్ధినులు చదువుకుంటున్నారని, వసతులు సరిగా లేకపోవడం వలన విద్యార్ధినులు చెట్ల క్రిందనే కూర్చుని చదువుకోవాల్సి వస్తోందని ఆయన అన్నారు. ప్రస్తుత వర్షాకాలం దృష్ట్యా గురుకుల పాఠశాలలో హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా కమిటీ నాయకులు సాగర్, గోపి, వేణు, అర్జున్ పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణలో సెక్టార్ అధికారులది కీలకపాత్ర

## ప్రజాస్వామ్యంలో ఎన్నికలు ఎంతో ముఖ్యం

## సెక్టార్ అధికారుల శిక్షణలో జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్




**ఖమ్మం, ఆగస్టు 2, ప్రభాతవార్త :**

ఎన్నికల నిర్వహణలో సెక్టార్ అధికారులది కీలకపాత్ర అని జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ బుధవారం పేర్కొన్నారు. ఐడీఓసీలోని సమావేశ మందిరంలో సెక్టార్ అధికారులకు కలెక్టర్ మొదటి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఎన్నికలకు 4నెలల ముందుగా సెక్టార్ అధికారుల నియామకం చేసి, వారికి శిక్షణ ఇవ్వాలని ముందుగా సెక్టార్ అధికారుల నియామకం చేసి, వారికి శిక్షణ ఇవ్వాలని ఎన్నికల సంఘం మార్గదర్శకాలు ఉన్నాయన్నారు. సెక్టార్ అధికారులు రిటర్నింగ్ అధికారి క్రింద 20 నుండి 30సెక్టార్లు ఉంటాయని, ఒక్కో సెక్టార్ అధికారికి 10 నుండి 20 పోలింగ్ కేంద్రాల పరిధి ఉంటుందని అన్నారు. సెక్టార్ అధికారులకు ఎన్నికల సమయంలో మెజిస్ట్రీరియల్ అధికారాలు ఇస్తారన్నారు. సెక్టార్ అధికారులు తమ పరిధిలోని ప్రతి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించాలని వసతులు, ఓటర్లకు అనుకూలతలు పరిశీలించాలన్నారు. తమ పరిధిలోని ప్రాంతంలో సోషల్, కమ్యూనిటీ, పొలిటికల్, లా అండ్ ఆర్డర్ పరిస్థితులు ఏలా ఉన్నాయో.... చూడాలన్నారు. బూత్ లెవల్ అధికారులు, తహశీల్దార్, ఎంపీడీవో, ఎస్హెచ్వోలను పరిచయం చేసుకోవాలన్నారు. గ్రామాల్లో రాజకీయ పక్షాలతో సమావేశం నిర్వహించి సమస్యలు చర్చించాలన్నారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు ఎంతో ముఖ్యమని, ఎన్నికలు ఎలక్ట్రోరల్, ఈవిఎం, పోలింగ్ సిబ్బంది కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి ఎన్నికలు కొత్తగానే చూడాలని, ఏ దశలో ఎటువంటి తప్పిదాలకు ఆస్కారం ఇవ్వకూడదని, ప్రతి దశను సీరియస్‌గా తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రక్రియ, ఈవిఎంల నిర్వహణపై సెక్టార్ అధికారులకు అవగాహన కల్పించి ఈవిఎంలపై హ్యాండ్స్ ఆన్ శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టరు అభిలాష అభినవ్, మదుసూదన్‌నాయక్, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ ఆదర్శ సురభి, కల్లూరు ఆర్డీవో అశోక్ చక్రవర్తి , సెక్టార్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిషేధిత మావోయిస్టు సభ్యుల అరెస్టు

## -అదుపులోకి తీసుకున్న చర్ల పోలీసులు, స్పెషల్ పార్టీ,సీఆర్‌పీఎఫ్ బలగాలు

## -వివరాలు వెల్లడించిన ఏఎస్పీ పారితోష్ పంకజ్




**భద్రాచలం, ప్రభాతవార్త ::**

భద్రాద్రికొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని తిప్పాపురం అటవీ ప్రాంతంలో చర్ల పోలీసులు, సీఆర్‌పీఎఫ్ 141 బెటాలియన్ మరియు 81 బెటాలియన్, స్పెషల్ పార్టీ సిబ్బంది సంయుక్తంగా కూంబింగ్ ఆపరేషన్ చేపట్టగా ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం పామేడు, రాసపల్లి, కంవాల గ్రామాలకు చెందిన 08 మంది నిషేధిత సీపీఐ (మావోయిస్టు) పార్టీకి మిలీషియా సభ్యులు, కమిటీ సభ్యులను అరెస్టు చేశారు. వీరిని భద్రాచలం ఏఎస్పీ కార్యాలయంలో బైండోవర్ చేయగా ఏఎస్పీ సమక్షంలో విచారించి వివరాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఏఎస్పీ మాట్లాడుతూ .. పట్టు బడిన వారు కంవాల గ్రామానికి చెందిన మడకం భద్రు, మడకం జోగ, మడివి నన్న, మడివి భీమా, మడివి అంద, రాసపల్లి గ్రామానికి చెందిన మడివి భీమా, కల్మ దూల, కల్మ హడమలుగా గుర్తించడం జరిగిందని వివరించారు. పట్టుబడిన 8 మంది గత రెండు సంవత్సరాలుగా నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీలో పామేడ్ ఏరియా కమిటీలోని కంవాల రాసపల్లి ఆర్పీసీ మిలీషియా కమిటీ సభ్యులుగా పనిచేస్తున్నారని, వీరు గత జూలై నెలలో చర్ల మండలం గోరుకొండ, చెన్నాపురం గ్రామాల మధ్య గల బీటీ రోడ్డుకు పోలీసులనే చంపాలనే ఉద్దేశ్యంతో సుమారు 12 కేజీల మందు పాతరను అమర్చిన ఘటనలో మిగతా మావోయిస్టు సభ్యులతో కలిసి పాల్గొన్నారని, అట్టి మందు పాతరను గత నెల 25వ తారీఖున చర్ల పోలీసులు, భద్రాద్రికొత్తగూడెం జిల్లా స్పెషల్ పార్టీ సిబ్బంది, 81 బెటాలియన్ సీఆర్‌పీఎఫ్ సిబ్బంది సంయుక్తంగా నిర్వహించిన రోడ్డు తనిఖీలో గుర్తించి నిర్వీర్యం చేయడం జరిగిందని అన్నారు. అరెస్టు కాబడిన 8 మందిపై చర్ల పోలీసు స్టేషన్ నందు పేలుడు పదార్థాల చట్టం, ఉపా చట్టం, ఐపీసీలోనే పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి అరెస్టు చేయడం జరిగిందని, వీరిని జ్యుడిషియల్ రిమాండ్ నిమత్తం భద్రాచలం కోర్టుకు తరలించడం జరుగుతుందని, నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్రంలో, తెలంగాణ - ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు ప్రాంతంలో తమ ఉనికిని, ప్రజల విశ్వాసాన్ని పూర్తిగా కోల్పోయి నిరాధారణకు గురైందని, తెలంగాణ - ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు ప్రాంతంలో అయినా తమ ఉనికిని చాటుకోవాలనే ఉద్దేశ్యంతో ఛత్తీస్‌ఘడ్ ప్రాంతంలోని ఆదివాసీలను మిలీషియా సభ్యులుగా కమిటీ సభ్యులుగా నియమిస్తూ వారి చేత చట్ట వ్యతిరేక పనులను చేయిస్తున్నారని అన్నారు. నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీ నాయకులు దళ సభ్యులు ఆదేశాల పాటిస్తూ తెలంగాణ ప్రాంతంలో విధ్వంసకర చర్యలకు పాల్పడినట్లయితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీ వారోత్సవాల పేరుతో తెలంగాణ - ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల సరిహద్దు గ్రామాలలో నివసించే ఆదివాసీ ప్రజలను మీటింగుల పేరుతో ఇబ్బందులకు గురి చేస్తున్నారని, నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీ తెలంగాణ సరిహద్దు ఛత్తీస్‌ఘడ్ అటవీ ప్రాంతంలో మావోయిస్టు అమరవీరుల వారోత్సవాల పేరుతో మీటింగులు నిర్వహిస్తూ, అట్టి మీటింగ్‌లకు హాజరుకావాల్సిందిగా తెలంగాణ - ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు ఆదివాసీ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నట్లు ఆదేశాలు జారీ చేస్తున్నారని పేర్కొన్నారు. మీటింగ్‌లకు హాజరుకాని ఇంటికి రూ.3వేల చొప్పున జరిమానా విధిస్తామని చెబుతూ మీటింగ్‌కు రాకపోతే ప్రజాకోర్టు నిర్వహించి హతమారుస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారని, అదేవిధంగా మీటింగ్‌కు వచ్చే ఆదివాసీలను ఒక్కో ఇంటికి రూ.200లు మావోయిస్టు పార్టీ ఫండ్‌గా తీసుకుని హాజరుకావాలని బలవంతపు వసూళ్లకు పాల్పడుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు ప్రాంతంలో గ్రామాలలో మావోయిస్టు పార్టీ తన ఉనికిని,ఆదరణను కోల్పోయి చివరికి ఆదివాసీలను బెదిరిస్తూ మావోయిస్టు పార్టీ కార్యక్రమాలకు హాజరయ్యే విధంగా ఆదివాసీ వ్యతిరేక విధానాలను కొనసాగిస్తున్నారని, ఒక వైపు భారీ వర్షాలతో సంబంధించిన వరదల వలన ఆదివాసీ ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉండగా మీటింగుల పేరుతో పార్టీ ఫండ్ పేరుతో బలవంతపు వసూళ్ళకు పాల్పడుతూ ఆదివాసీలను మానసిక ఇబ్బందులకు గురిచేస్తున్నారని, మావోయిస్టు పార్టీ నిర్వహిస్తున్న మావోయిస్టు అమరవీరుల వారోత్సవాల సందర్భంగా మావోయిస్టు పార్టీ ఆదివాసీల పట్ల ఎటువంటి దాడులకు పాల్పడకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, వరదల సమయాల్లోనే కాకుండా నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీ కార్యకలాపాలను ప్రజలను ప్రతిఘటించడంలో పోలీసులు ఎల్లవేళలా అండగా ఉంటారన్నారు. తెలంగాణ - ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు ప్రాంతంలో ప్రజలు ఎవ్వరూ కూడా భయభ్రాంతులకు, బెదిరింపులకు గురై మావోయిస్టు పార్టీ నిర్వహిస్తున్న బలవంతపు మీటింగ్‌లకు వెళ్లరాదని, పోలీసులు మీకు ఎల్లప్పుడు మీ రక్షణ నిమిత్తం అందుబాటులో ఉంటారని తెలియజేశారు.



## మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో విస్తృత తనిఖీలు

**చర్ల ప్రభాతవార్త:**

మావోయిస్టు వారోత్స వాల నేపథ్యంలో పోలీసులు నిఘాకు కట్టదిట్టం చేసారు. జూలై 28 నుండి ఆగస్టు 3 వరకు జరగనున్న మావోయిస్టు వారోత్సవాల సందర్భంగా ఎటువంటి అలజడులకు అస్కారం లేకుండా పోలీసులు సరిహద్దులను కట్టుదిట్టం చేసారు. చర్ల మండల కేంద్రంతోపాటు మారుమూల గ్రామాలలో సైతం విశృత తనిఖీలు చేపట్టారు. రాత్రి సమయంలో గస్తీ నిర్వహిస్తున్నారు. బుధవారం మధ్యాహ్నం చర్ల వెంకటాపురం సరిహద్దు గ్రామం సుబ్బంపేటలో ఎస్ఐ వెంకటప్పయ్య ఆధ్వర్యంలో స్పెషల్ పార్టీ పోలీసులు వచ్చిపోయే వాహనాల తనికీ నిర్వహించి అనుమానితులను ప్రశ్నించి, వదిలేస్తున్నారు. సరిహద్దు ప్రాజితాలలో కట్టుదిట్టం చేసారు.

## ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్స్ తప్పక కలిగి ఉండాలి

### -22 రోజుల్లోనే 2444 మందికి లైసెన్స్

### -పునుకొల్లు నీరజ, కిషన్‌రావు, వల్లభనేని రామారావు, విజయ్‌కుమార్

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**



వాహనాలు నడిపే ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, ఇది మన ప్రాథమిక బాధ్యత అని వక్తలు అన్నారు. ఖమ్మం నియోజకవర్గ ప్రజల కోసం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ చేపట్టిన ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ ప్రక్రియ విజయవంతంగా కొనసాగుతుందని వారు అన్నారు. వీడీఓస్ క్యాంపు కార్యాలయంలో చేపట్టిన ఉచిత ఎల్ఎల్ఆర్‌లను మంత్రి అజయ్‌కుమార్ ఆదేశాల మేరకు ఎల్ఎల్ఆర్‌లను మేయర్ పునుకొల్లు నీరజ, ఆర్టీఓ కిషన్‌రావు, జిల్లా ఆర్టిఏ మెంబర్ వల్లభనేని రామారావు, సుడా చైర్మన్ విజయ్‌కుమార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డ్రైవింగ్ లైసెన్స్ లేని యువతకు డ్రైవింగ్ లైసెన్స్ ఇచ్చే బాధ్యత మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పెద్ద మనసు చేసుకుని తీసుకున్నారని అన్నారు. ఖమ్మం నియోజకవర్గంలో దాదాపు 10 వేల మందికి ఉచితంగా పువ్వాడ ఫౌండేషన్ ద్వారా లైసెన్స్‌లు ఇవ్వడానికి సంకల్పించారని వివరించారు. అభివృద్ధి కోసం ప్రభుత్వం నుండి నిధులు తేవడంలో మంత్రి పువ్వాడ కృషి అద్భుతం అని, నిత్యం ప్రజల కోసం, ప్రజా సంక్షేమం కోసం పాటు పడే వ్యక్తి మన పువ్వాడ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దోరేపల్లి శ్వేత, దండా జ్యోతిరెడ్డి, ఎస్.కె.మక్బూల్, నాయకులు కన్నం ప్రసన్న కృష్ణ, తోట వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణసంఘం ఈసీ సభ్యుడిగా డీ.రాఘవశర్మ

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



భద్రాద్రికొత్తగూడెం జిల్లా బ్రాహ్మణసంఘం కార్యవర్గ సభ్యుడిగా దుమ్ముగూడెం మండలంలోని శ్రీసంఘమేశ్వర శివాలయం సీతారాంపురం అర్చకుడు పి.రాఘవశర్మను బుధవారం ఎంపిక చేశారు. జిల్లా బ్రాహ్మణసంఘం ఆధ్వర్యంలో దేవాలయ సమస్యలపై చర్చ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా బ్రాహ్మణసంఘం కార్యవర్గ ఎంపికలో రాఘవ శర్మను ఎంపిక చేసి ప్రశంసాపత్రాన్ని అందించారు.